www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 60 బుధవారం, నవంబర్ 26, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి
# సాక్షి అయోధ్య

**రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి**

**ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం**

**ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి**

**అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ**





**అయోధ్య,నవంబర్ 25:** భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి మిగతా2లో...



## జిహెచ్ఎంసి పరిధి
# మరింత విస్తరణ

- ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం
- మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం
- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



**హైదరాబాద్,నవంబర్ 25:** జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ మిగతా2లో...

## మన నాగరికత
# భారతదేశానికి పునాది

**● మన మూలాల్లోకి తిరిగి కనెక్ట్ అవుదాం ● అయోధ్య ధ్వజ్ ఆరోహణపై పవన్**



**అమరావతి,నవంబర్ 25:** మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం మిగతా2లో...

## చెక్ డ్యామ్ కూల్చివేత
# ఇసుక మాఫియా పనే...
## - గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు



**పెద్దపల్లి, 25:** కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి మిగతా2లో...

## నగరంలో ఉన్న విలువైన
# భూములు హాంఫట్

- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో కదుపుతున్న పావులు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,నవంబర్ 25 :** సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు మిగతా2లో...




## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

**ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం**

**హైదరాబాద్,నవంబర్ 25:** డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. మిగతా2లో...


## మోగిన స్థానిక ఎన్నికల
# నగారా

**● మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ**

**● డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్**

**● అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్**

**● రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి**






**హైదరాబాద్,నవంబర్ 25:** తెలంగాణలో పంచా యతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునో టిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళ వారం సాయంత్రం నిర్వహించిన మీడి యా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేర కు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిం చబోతున్నట్లు చెప్పారు. డిసెం బర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహిం చబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల మిగతా2లో...

## చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై
# అనుమానం

**- లోతైన దర్యాప్తు జరిపించాలన్న బండి**

**- సిఎం రేవంత్ రెడ్డికి లేఖ**



**హైదరాబాద్,నవంబర్ 25:** తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. వీటిపై విచారణ జరగాలని అన్నారు. ఎందుకు ఇలా జరుగుతున్నా యో తేల్చాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు నదిపై కట్టిన చెక్ డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనుగుల-గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూలడమే ఇందుకు మిగతా2లో...

బుధవారం, నవంబర్ 26, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

(మొదటి పేజీ తరువాయి)

ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంధాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది. కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

# నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

(మొదటి పేజీ తరువాయి)

9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్ లో 21 పారిశ్రామిక వాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బడ్జెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు. తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

# చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే...

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్నపేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్పున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చివేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు



కూలగొడుతున్నారన్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిండని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్పున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు.

# మన నాగరికత భారతదేశానికి పునాది

(మొదటి పేజీ తరువాయి)

నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలా కాలం తర్వాత కూడా.. ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతా మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై అనుమానం

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ పాలనతో కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో చెక్ డ్యామ్‌లను నిర్మించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వాళ్లేనని అన్నారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నిధుల చెల్లింపులపై మీరు ఆదేశించిన విజిలెన్స్ విచారణ ఏమైందని బండి ప్రశ్నించారు. ఆనాడు బాధ్యులపై చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉంటే తనుగుల-గుంపుల చెక్ డ్యామ్ కూలేది కాదన్నారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే చెక్ డ్యామ్‌ల నిర్మాణాల్లో అక్రమాలు, కూలిపోవడంపై విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి ఆస్తులు జప్తు చేసి ఆ సొమ్ముతోనే మళ్లీ డ్యామ్‌లు నిర్మించాలని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షల్లో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

# పని ఒత్తిడితో బిఎల్‌వోల మృతి



- సుప్రీంను ఆశ్రయించిన పలు రాష్ట్రాలు
- నివేదిక కోరిన కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,నవంబర్ 25 :** తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే అధిక పనిభారం, ఒత్తిడి కారణంగా బూత్ లెవెల్ అధికారులు పలువురు మరణించినట్టు ఆరోపణలు వస్తుండటంపై భారత ఎన్నికల సంఘం దృష్టి సారించింది. దీనిపై వివరాలు కోరుతూ 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య ఎన్నికల అధికారుల నుండి మంగళవారంనాడు నివేదికలను కోరింది. బీఎల్‌ఓలు పని ఒత్తిడి కారణంగా మరణిస్తున్నారని, ఎస్ఐఆర్‌ను నిలిపివేయాలని పలు రాష్ట్రాలు ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ తాజా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ విధుల్లో ఉన్న కొందరు బీఎల్‌ఓలు తీవ్రమైన పనిభారం, ఒత్తడిని ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మూడు వారాల్లో 16 మంది బీఎల్‌ఓలు మరణించినట్టు కథనాలు రావడం కూడా రాజకీయ వివాదానికి దారితీసింది. కేంద్ర ఎన్నికల సంఘం హడావిడి ప్రక్రియపై పలు పార్టీలు విమర్శలు గుప్పించాయి. పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఈ మరణాలు నమోదైనట్టు కథనాలు వచ్చాయి. బీఎల్‌ఓల మరమాణాలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇవి ఎస్ఐఆర్ సంస్కరణలు కావని, బలవంతంగా రుద్దుతున్న నిరంకుశత్వమని రాహుల్ విమర్శించారు.

# లక్ష్మీదేవిపేటలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**వెంకటాపూర్(రామప్ప):ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 26(పీపుల్స్ న్యూస్):** మండలం లోని లక్ష్మీదేవిపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం సెర్ప్ సిసి బానోత్ జ్యోతి ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా సిసి బానోత్ జ్యోతి మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి లబ్దిదారుకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత శక్తివంతంగా నిలవాలనే లక్ష్యంతో ఇలాంటి పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో ఓబీ, విఓఏలు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

# ములుగు అడిషనల్ ఎస్పీ బొంగోని సదానందం గౌడ్ సతీమణి మృతి

**-పార్థివ దేహానికి పూలమాల వేస్తున్న వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25( పీపుల్స్ న్యూస్) :**ములుగు అడిషనల్ ఎస్పీ బొంగోని సదానందం గౌడ్ సతీమణి వెంకటలక్ష్మి మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా తన సన్నిహితుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హన్మకొండలోని ఓల్డ్ ఆర్టీవో కార్యాలయం దగ్గరలో ఉన్న వారి స్వగృహం వద్దకు వెళ్లి మృతి చెందిన వెంకటలక్ష్మి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ సదానందం గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు తడక సుమన్ గౌడ్, భీమగాని యాదగిరి గౌడ్, దూళిశెట్టి చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25( పీపుల్స్ న్యూస్ ):**టాస్క్ ఆధ్వర్యంలో టెలి పర్ఫార్మెన్స్ కంపెనీ లో ఉద్యోగ అవకాశాలను ములుగు జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టాస్క్ కేంద్రం ఆధ్వర్యంలో టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలను 2024 - 25 సంవత్సరం లో ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన యువత అర్హులని తెలిపారు. ఈ కంపెనీ ద్వారా సుమారు 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని సక్తిగల యువత 9618449360 నెంబర్ ద్వారా లేదా పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు తేది.01.12.2025 తేదీన ములుగు రీజినల్ సెంటర్ నందు సెలక్షన్ నిర్వహించబడుతుందని, ఎంపికైన అభ్యర్థులకు తొమ్మిది రోజులపాటు శిక్షణ అందించబడుతుందని అనంతరం టెలి పర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు 20వేల రూపాయల వరకు వేతనం తో ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని, ములుగు జిల్లా యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్) :**మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కు నూతన ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ రామ్ నాథ్ కేకన్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ను మర్యాదక పూర్వకంగా కలసి పూల మొక్కను అందించారు.అనంతరం కలెక్టర్ ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పి వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31 వరకు జరిగే మహా జాతర విజయవంతం పై చర్చించారు.

# జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన ములుగు జిల్లా లక్ష్మీదేవి పేట క్రీడాకారుడు గోగు శేషు.






**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు చెందిన కబడ్డీ క్రీడాకారుడు గోగు శేషు జాతీయ స్థాయి కి ఎంపికైనట్లు కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, జనార్ధన్ గారు తెలిపారు. ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని సోనిపాట్ లో జరిగే 35వ జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ లో గోగు శేషు తెలంగాణ తరుపున పాల్గొంటారని పేర్కొన్నారు. గత సెప్టెంబర్ లో నిజామాబాదు జిల్లా ముప్కాల్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి జాతీయ స్థాయి కి ఎంపిక అయినదుకు ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు అభినందనలు తెలిపారు.

# మహిళ సంఘాల రుణాలు మహిళలకు ఆర్థిక భరోసా

**ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ సగటు మహిళ ఆత్మగౌరవం.**
**ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25( పీపుల్స్ న్యూస్ ):**ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని, రుణాలను సద్వినియోగించుకొని మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ములుగు నియోజకవర్గానికి చెందిన 9 మండలాల స్వయం సహాయక సంఘాలకు రెండు కోట్ల 26 లక్షల 76 వేల వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రారంభించి అంగరంగ వైభవంగా అమలు పరచడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలోని సగటు మహిళల ఆత్మ గౌరవంగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఒక గ్రూపు సభ్యులకు 20 లక్షల రూపాయల రుణాన్ని అందించి వారిని వ్యాపారస్తులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు.సగటు మహిళ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిత్యవసరాలకు అధిక వడ్డీలతో అప్పులు తీసుకొని ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని వారందరినీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మహిళలపై అత్యంత నమ్మకంతో ఎలాంటి తనకా లేకుండా వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు.మహిళా సంఘాలకు 2025-26 ఖరీఫ్ సీజన్ లో 60 ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని వాటి ద్వారా 21,364 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేవారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దృష్ట్యా ప్రభుత్వం పెట్టుబడి సహాయం ద్వారా జిల్లా లో 1300 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలను తక్షణమే అందించగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించు కున్నారని తెలిపారు. ములుగు జిల్లాలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయగా , 2900 ఇండ్లు నిర్మాణం ప్రారంభం అయిందని , 600 గృహాలు స్లాబ్ నిర్మాణం వరకు పూర్తి అయ్యాయని త్వరలోనే గ్రామీణ ప్రాంతంలో ఉండే నిరుపేద మహిళలు సొంతింటి కలను నెరవేర్చుకోబోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఇతర మంత్రులు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఈ అభివృద్ధిలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో ములుగు కేంద్రంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యం త్వరలోనే నెరవేరుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని మహిళలందరికీ సొంత ఆడబిడ్డలుగా భావిస్తున్నారని, మహిళల కష్టాలను అర్థం చేసుకొని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ఎల్డిఎం జయ ప్రకాష్, ఏపిడి శ్రీనివాస్, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు 28 న చలో సూర్యాపేట రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

**జంగాలపల్లి (ఇంచర్ల )అబ్బాపూర్ తాటి వనాల్లో రణభేరి పోస్టర్ ఆవిష్కరణ చేసిన కల్లు గీత కార్మికులు**
**ఇంటికో గౌడ్ ఊరికో వాహనం తో కదిలి రావాలి.**
**కల్లు గీత కార్మిక సంఘంజిల్లా ఉపాధ్యక్షులు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్**
**ఉయ్యాల మధుకర్ గౌడ్**
**జిల్లా కమిటీ సభ్యులు మునిగాల సుధాకర్ గౌడ్**
**ములుగు (ఇంచర్ల -అబ్బాపూర్)**





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25( పీపుల్స్ న్యూస్) :**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28 చలో సూర్యాపేట రణబేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాల మధుకర్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు మునిగాల సుధాకర్ గౌడ్ లు గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు. .సోమవారం రోజున ములుగు మండలం లోని జంగాలపల్లి (ఇంచర్ల) సోసైటీ మరియు అబ్బాపూర్ సోసైటీ లలో నిరేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో ఈనెల 28 న జరుగుచలో సూర్యాపేట రణభేరి పోస్టర్ లను సొసైటీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ గౌడ్. మోటపోతుల రఘుపతి గౌడ్ ల అధ్యక్షతన ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఉయ్యాల మధుకర్ గౌడ్ మునిగాల సుధాకర్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పింఛను 4000 ఇవ్వాలనిఅలాగే గీత వృత్తి పింఛన్ సైట్ను తక్షణమే ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. తాటి.ఈత చెట్ల పెంపకానికి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కొనుగోలు చేసి ఇవ్వాలని అలాగే పెండింగ్లో ఉన్న ఎక్స్రగ్రేసియాలు తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే విడుదల చేయాలని ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన గీత సోసైటీ లను తక్షణమే పునరుద్ధరణ చేయాలనీ డిమాండ్ చేస్తూ ఈనెల 28న సూర్యాపేట లో జరుగు రణభేరి బహిరంగ సభ కు మండలం నుండి అన్ని గ్రామాలనుండి గీత కార్మికులు కదిలి రావాలని కల్లుగీత కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో అబ్బా పూర్ మరియు ఇంచెర్ల గౌడ సంఘం సొసైటీ సభ్యులు ఆరెల్లి సదానందం గౌడ్, మోట పోతుల సురేందర్ గౌడ్, తాళ్ళ పెల్లి సారయ్య గౌడ్. దూలం శ్రీనివాస్ గౌడ్ బీమగాని సాంబయ్య. బీమగాని బిక్షపతి గౌడ్. వేముల కృష్ణ గౌడ్. వేముల వెణు గౌడ్. రాగుల ప్రణయ్ గౌడ్, తో పాటు 20 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర...








**భూపాల పల్లి ప్రతినిధి నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):**నాలుగు రోజులుగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న జర్నలిస్టుల రీలే నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...నేను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు ప్రభుత్వానికి, ప్రజలకు వారధి అయిన పోర్త్ ఎస్టేట్ అయిన జర్నలిస్ట్ సోదరులు ఇళ్ళ స్థలాలు కావాలని కోరగా ఇదే కలెక్టర్ కార్యాలయం దగ్గరలో స్థలాలు కేటాయించడం జరిగింది.తరువాత కొంతమంది జర్నలిస్ట్ సోదరులకు గణపురం మండలం, మైలారం గ్రామంలో 37 మంది జర్నలిస్ట్ సోదరులకు ఇళ్ళ స్థలాలు కేటాయించి వారికీ పట్టాలు ఆ రోజు కలెక్టర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్ట్ సోదరులకు కేటాయించి ఇళ్ళ స్థలాలు రద్దు చేయడం హేయమైన చర్యలు జర్నలిస్ట్ సోదరులు నాలుగు రోజులుగా ఇక్కడ రీలే నిరాహార దీక్ష చేస్తూ ఇళ్ళ స్థలాలు ఇస్తే మేము ఇళ్ళు కట్టుకుంటామని చెప్పి చెప్పడం జరిగింది.కానీ ఈ రోజు ఉండేటువంటి ప్రభుత్వానికి మరి జర్నలిస్ట్ బాధలు పట్టడం లేదు.ఇక్కడ ఉండేటువంటి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఇటు నుంచే పోతున్న కనీసం వీళ్ళ సమస్యను పట్టించుకోలేదు.ఇక్కడ ఉండే జిల్లా కలెక్టర్ రోజు ఇక్కడి నుంచే పోతావున్నాడు, మరి వీళ్ళ సమస్య పరిష్కరించాల నే ఆలోచన రాకపోవడం చాలా బాధాకరం, ఏది ఏమైనా మీరు చేస్తున్నటువంటి పోరాటం న్యాయ పోరాటం కాబట్టి తప్పకుండా మీ ఇండ్ల పట్టాలు వచ్చి మీరు ఇల్లు కట్టుకునే మరి సందర్భం వరకు మేము పూర్తిగా మరి మా పార్టీ తరుపున మీకు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాంఇప్పటికైనా హెచ్చరిక చేస్తున్నాం ఈ ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ ఎందుకంటే సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉండేటువంటి మీడియా మిత్రులను ఈ రకంగా ఇబ్బంది పెట్టడం అనేది ఈ ధర్మం కాదు. ఎందుకంటే మా ప్రభుత్వమే ప్రజా పరిపాలనని చెప్తా ఉన్నారు, మీ ప్రజా పరిపాలన లో నాలుగు రోజుల నుంచి జర్నలిస్టులు రోడ్డు మీదకు వస్తే మీకు కనబడడం లేదా మరి ఇంత నిర్లక్ష్య ధోరణి ఎందుకు. తక్షణమే మరి జర్నలిస్ట్ సోదరులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలి.ఇవ్వకుండా ఇదే నిర్లక్ష్యం చేస్తే శాంతియుతంగా ఉండేటట్టువంటి ఉద్యమం ఇంకా మరింత తీవ్రమయ్యేటువంటి అవకాశం ఉంటది. అది భూపాలపల్లితో ఆగదు ఇది భూపాల పల్లి నుంచి మండలాలకు,మండలం నుంచి గ్రామాలకు అన్ని జిల్లాలకు కూడా విస్తరిస్తది అని హెచ్చరిక చేస్తూ,ఇప్పటికైనా తక్షణమే ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాం.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా సూర్య

**బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు**
**ఆర్థిక సాయాన్ని అందచేశారు**





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్ (రామప్ప)మండలంలోని పాలంపేట గ్రామంలోని యువజన నాయకులు-పోశాల.నాగరాజు తండ్రి పోశాల.కుమారస్వామి ఇటీవలకాలంలో మరణించగా,నాగరాజును కలిసి, పరామర్శించి, ఆర్థిక సాయం అందచేసి,ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి-వేముల.చంద్రాకర్ రెడ్డి,యూత్ జిల్లా కార్యదర్శి-నేపాల్ రావు,వెంకటాపూర్ మండల యూత్ అధ్యక్షులు-కట్టెకోళ్ల.వెంకటేష్,ములుగు మండల యూత్ అధ్యక్షులు-కుక్కల.నాగరాజు,యూత్ ఉపాధ్యక్షులు-కాసర్ల.రాజు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.మధు, గ్రామ కమిటీ అధ్యక్షులు-జనగాం.నాగరాజు,మాజీ ఎంపీటీసీ బుర్ర.సమ్మయ్య, సీనియర్ నాయకులు-వకుళాభరణం .శ్రీనివాస్,భేతి.సతీష్, పొనగంటి.రవి,యూత్ నాయకులు-తిరుపతి(మొండయ్య), నాంపల్లి.సుమన్,ఫరీద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

బుధవారం,
నవంబర్ 26, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఆడపడుచులందరికి ఇందిరమ్మ చీర-సారెలు అందజేత




**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్)** :వెంకటాపూర్ (రామప్ప) నవంబర్ 25 ప్రజా దర్బార్: మండల కేంద్రంలో మంత్రివర్యులు సీతక్క ఆదేశాలమేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ సూచనలమేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కురి ఐలయ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల సోదరీమణులకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం గ్రామంలోఏర్పాటుచేసి, ఆడపడుచు లందరికీ చీరలు పంచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఎంతో మంది పేద బడుగు బలహీన వర్గాలకు తోడుగా నిలుస్తూ,ప్రతి ఒక్క ఆడబిడ్డకు సొంత ఇంటి ఆడబిడ్డలా చీర-సారెలు పంచి ప్రతి ఒక్కరి కండ్లల్లో ఆనందం నింపుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన మహిళా సోదరీమణులు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చేన్నోజు శీను ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి నాయకులు, సీనియర్ నాయకులు కొంపల్లి రాజిరెడ్డి నల్లకోటి చీకుర్తి రమేష్ మహిళా సోదరీమణులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా ప్రజా సేవకుడిగా పని చేస్తా ..!!

### మగ్గిడి ఉమాదేవి- సాగర్



**గోదావరిఖని నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మమ్మల్ని ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను మగ్గిడి ఉమాదేవి - సాగర్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపైన నమ్మకం చూపి నాకు గ్రామ ప్రజలు ఓటేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, పేద,ధనిక, నిరుపేదలకు, రైతులకు,వృద్ధులకు ఎప్పటికీ విద్య, వైద్య,,వ్యాపార, గృహ ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూస్తానని ప్రజా సేవే లక్ష్యంగా ప్రజల నుండి ఇలాంటివి ఆశించకుండా,స్వార్థం లేకుండా నిస్వార్థ సేవతో సేవ చేస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి సహాయ, సహకారాలు అందిస్తూ మన గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి ముందుంటానని, గ్రామ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని మగ్గిడి ఉమాదేవి- సాగర్ కోరుతూ అభ్యర్థిస్తున్నారు.

# గోదావరిఖని సబ్‌డివిజన్ లో పెద్దపల్లి డీసీపీ సుడిగాలి పర్యటన

### ప్రజాభద్రత, పోలీస్ స్టేషన్ కార్యకలాపాలపై ప్రత్యేక పరిశీలన













**గోదావరిఖని నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి జోన్ డీసీపీ భూక్యా రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ తో కలిసి గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని గోదావరిఖని 2 టౌన్, కమాన్ పూర్, రామగిరి, మంథని, మంథని ముత్తారం పోలీస్ స్టేషన్‌లను మంగళవారం సుడిగాలి పర్యటనలో సందర్శించారు. స్టేషన్‌లలో నమోదైన కేసుల వివరాలు, సమస్యలు, ప్రజల జీవన విధానం, ముఖ్యమైన ప్రాంతాలు, సంస్థలు, ప్రాజెక్ట్‌లు, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు, సిబ్బంది పనితీరు, ప్రజలతో పోలీసుల వ్యవహార శైలి వంటి అంశాలను వివరంగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ. ప్రజల భద్రత, శాంతి భద్రత నిర్వహణ, నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ పరిధిలోని సమస్యలు, పెండింగ్ కేసులు, లా అండ్ ఆర్డర్ అంశాలపై మాట్లాడారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డు నిర్వహణ, రిసెప్షన్ విధులు, పెట్రోలింగ్, బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు, డయాల్ 100 కాల్ స్పందన పై సిబ్బంది తో మాట్లాడారు. సీసీ కెమెరాల పనితీరు, తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు.. ప్రజాభద్రత కోసం ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ సమస్యలు తెలుసుకొని చట్టపరదిలో పరిష్కరిస్తూ ముందుండి క్షేత్ర స్థాయిలో సేవలందించాలని తెలిపారు.డీసీపీ వెంట గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని సిఐ రాజు, ఎస్ ఐ లు ఉన్నారు.

# నాణ్యమైన పోషకాహారం విద్యార్థుల హక్కు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### నాణ్యమైన పోషకాహారం విద్యార్థుల హక్కు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం/ నవంబర్ -25/(పీపుల్స్ న్యూస్):** ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, మంచి ఆరోగ్యం ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మధిర మండలంలోని క్రిష్టాపురంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం ను కలెక్టర్ సందర్శించారు. పరిసరాలను తిరుగుతూ, పడకగదులు, బాత్ రూంలు, త్రాగునీరు, వంటగదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం ఏలా ఉంటుంది, రుచిగా కూరలు పెడుతున్నారా, మెనూ ప్రకారం భోజనం, గుడ్డు, చికెన్ కర్రీ వడ్డిస్తున్నారా, పప్పు, సాంబారు నాణ్యంగా ఉంటున్నాయా అని కలెక్టర్ భోజనం చేస్తూ, విద్యార్దులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పదవ తరగతి గదిలో విద్యార్దులకు పరీక్షలకు సంసిద్ధంగా ఉండేందుకు పలు సూచనలు చేశారు.అనంతరం మునగాల కృష్ణాపురంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక, రుచికరమైన ఆహారం అందించాలని, నాణ్యతలో ఏలాంటి లోపం ఉండవద్దని అన్నారు. గురుకుల పాఠశాలలో అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్దులు చదువు పై దృష్టి పెడతారని వివరించారు.మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు 10వ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు.విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీసీఇవో దీక్షా రైనా, మధిర తహసీల్దారు రాంబాబు, హెడ్ మాస్టర్ రాములు, సైదులు, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టువదలని విక్రమార్కుడు రాజ్ ఠాకూర్..!!







**గోదావరిఖని నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):** మంగళవారం తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ రామగుండంలో నూతన పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం ఆమోదం తెలియజేసేలా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పించి ప్రభుత్వం చే తీర్మానం చేయించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటి శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,చిత్రపటాలకు రామగుండం పట్టణ కాంగ్రెస్ పక్షాన పాలాభిషేకం చేయడం జరిగింది. పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బాణాసంచా కాల్చి మిఠాయి పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది . భవిష్యత్తు కోసం దూరదృష్టితో ఆలోచన చేసి చీకటిమయమైతున్న రామగుండంలో వెలుగులు నింపిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వాన్ని మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చిత్తశుద్ధి కృషిని ప్రతి ఒక్కరూ జీవితాంతం ఈతరమే కాదు భవిష్యత్ తరాలు కూడా దేవుడిలా ఆరాధిస్తారని నిజంగా మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఏ పని చేసినా తాత్కాలిక ఉపయోగాల కోసమే కాకుండా చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పనులు చేస్తున్నారని ఆ భగవంతుడు వారికి వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వాన్ని చల్లగా దీవించాలని అన్నారు .ఈ దెబ్బతో ప్రతిపక్ష నాయకులకు నూకలు చెల్లాయని ఇకమీదట ఎవరైనా మా నాయకుని పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే ప్రజలే బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక బి థర్మల్ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది....!!

### ప్రజా సంక్షేమ అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది...







**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్:** గోదావరిఖని నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్): ప్రజా సంక్షేమ అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందనీ, ఇండ్లు లేని నిరుపేదలకు, ఇల్లు కట్టుకునే స్తోమత లేని కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. ఈ సందర్భంగా వారి సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి అంతర్గాం మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు, అకెనపల్లి గ్రామంలో నంది సతీష్ గంగ కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కు భూమిపూజ ,శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి నాంది అని, గతంలో వైయస్సార్, ఇప్పుడు రేవంత్ రెడ్డి హాయంలో ఇందిరమ్మ ఇండ్లను కానుకగా ఇస్తూ,సొంత స్థలం లో ఇల్లు నిర్మించే స్తోమత లేని నిరుపేద కుటుంబాల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుని, రామగుండం నియోజకవర్గం లో మొట్ట మొదటిగా పైలట్ గ్రామంగా ఆకనపల్లి గ్రామాన్ని ఎన్నుకోవడ%శీ% జరిగిందని, సామాన్యుడి ఇంటి కలను నెరవేర్చడం నా బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు.ఈ గ్రామంలో 13 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టమని తెలియజేశారు. ఆకనపల్లి గ్రామంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తను మా నీరు మాకే అని నీటి కోసం పోరాటం చేసినపుడు గ్రామ ప్రజలు మద్దతు గా ఉంటే 57 మంది పై కేసులు పెట్టారని, తనను గెలిపించుకున్నాక ఒక సంవత్సర కాలం లోనే సాగు, త్రాగు నీటిని సాధించుకున్నామని, అప్పటి కేసులు అన్నింటిని ఎత్తివేసేందుకు తను కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇక్కడ ప్రతి కుటుంబం తనకు సొంత సుపరిచిత కుటుంబమనీ, తను చేసే అభివృద్ధి లో ఆకనపల్లి గ్రామస్తులందరూ కూడా భాగస్వాములు కావాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన నాయకుణ్ణి ఎన్నుకొని బలమైన నాయకత్వం తో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని, గ్రామం లో ఉన్న ప్రభుత్వ స్థలం లో ఒక అతి పెద్ద ఆదర్శ ఐకేపి కేంద్రం కు,స్థల సేకరణ చేయాలని ఎంఆర్ఓ ను ఆదేశించారు.అలాగే ఇల్లు నిర్మించుకోవడం కోసం స్థలం లేని నిరుపేద కుటుంబాల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించేందుకు తానెప్పుడూ సిద్ధంగానే ఉంటానని,ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కోడిపుంజుల రమేష్ ఆద్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమం లో అంతర్గా%శీ% మండల తహసిల్దార్ తూము రవీందర్,ఎంపీడీవో వి.సుమలత,ఎంపిఓ వేణు మాధవ్ ,హౌసింగ్ పిడి రాజేశ్వర్, డిఈ దస్తగిర్, ఏ ఈ సంజయ్, జీపి స్పెషల్ ఆఫీసర్ వివేక్, కాంట్రాక్టర్ రసూల్, కాంగ్రెస్ ఉమ్మడి మండల కో ఆర్డినేటర్ గాదె సుధాకర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్రి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ మేరుగు పోషం, మేర మహేందర్,గంగాదారి శ్రీనివాస్, గెల్లు కుమార్,పవన్, సామల కుమార్, మెరుగు రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో సుమలత..!!







**గోదావరిఖని నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట రాయదండి గ్రామాలలోని అభివృద్ధి పనులను మండల ప్రజా పరిషత్ అధికారి సుమలత పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా పరిషత్ అధికారి మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను పరిశీలించి, గ్రామాలలో అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి గ్రామాలలో ఎలాంటి సమస్య ఉన్న తమకు చెప్పమని ప్రజలను కోరడం జరిగింది. దీనిలో భాగంగానే రాయదండి గ్రామంలోని ప్రైమరీ పాఠశాల, అంగన్వాడి కేంద్రంను సందర్శించి శితిలా అవస్థకు చేరుకున్నటువంటి ప్రైమర్ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి, వాటికోసం అక్కడ ఉన్నటువంటి అధికారులను, ప్రజలను అడిగి తెలుసుకోగా వారు గతంలో నూతన భవనాలకు ప్రపోజల్ పెట్టడం జరిగిందని దానికి అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే నూతన భవనాలను నిర్మించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రజాపరిషత్ అధికారి మీకు నూతన భవనాలను త్వరలోనే నిర్మించే విధంగా చూస్తానని తెలుపుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకుని ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు తెలియపరస్తు, గ్రామ ప్రజలకు గ్రామ సమస్య ఎలాంటి సమస్య వచ్చిన మాకు తెలియపరిస్తే మీ సమస్యను వెంటనే పరిష్కారం చేస్తానని మండల ప్రజాపరిషత్ అధికారి సుమలత తెలిపారు. అనంతరం నూతనంగా వచ్చినటువంటి మండల ప్రజా పరిషత్ అధికారి సుమలతకు గ్రామపంచాయతీ కార్యదర్శి హరీష్, గ్రామ సిబ్బంది, రాయదండి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ధర్మాజీ కృష్ణ శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధికారి సుమలత, పంచాయతీ కార్యదర్శి హరీష్, తాజా మాజీ సర్పంచ్ ధర్మాజీ కృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం లో రాక్షస పాలన రాజ్యమెలుతుంది

**మైసమ్మ గుళ్లను కుల్చిన వారిని కఠినంగా శిక్షించాలి**
**పూర్వ వైభవం పేరిట ఎమ్మెల్యే చిరు వ్యాపారులను రోడ్డున పడేసాడు**
**బుల్డోజర్ పాలనకు ప్రజలు చరమగీతం పడే రోజులు దగ్గరలో ఉన్నాయి**
**నూతన వ్యాపార సముదాయం లో ఉచితంగా చిరు వ్యాపారులకు స్థానం కల్పించాలి**
**రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**





**గోదావరిఖని నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):** రామగుండం లో రాక్షస పాలన రాజ్యమెలుతుంది... ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఒక నియంతలగా పరిపాలన చేస్తున్నాడు... మైసమ్మ గుళ్లను కుల్చిన వారిని కఠినంగా శిక్షించాలని, సింగరేణి నిర్మానం చేస్తున్న నూతన వ్యాపార సముదాయంలో కుల్చవేతలకు గురైనా చిరువ్యాపారులకు ఉచితంగా దుకణాలు ఇవ్వాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు.సింగరేణి నిర్మాణం చేస్తున్న నూతన వ్యాపార సముదాయాలు కుల్చివేత గురైన చిరువ్యాపారులకు ఉచితంగాఅందించాలని, అదే విధంగా దారి మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కేసులు నమ్మోదు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఛలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చెపట్టారు. స్దానిక కళ్యాన్ నగర్ చౌరస్త నుండి బీ.ఆర్.ఎస్ శ్రేణులతో ర్యాలి గా బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే చందర్ ని బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి జైపూర్ పోలీసు స్టేషన్ కు తరలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాలుగా పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల కుల్చివేతల పర్వం సాగుతుందన్నారు. ఎమ్మెల్యే నియంతగా వ్యవహరిస్తూ పూర్వ వైభవం పేరిట చిరువ్యాపారుల జీవితాలను రోడ్డు పై పడివేశారన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 46 మైసమ్మ గుడ్లను ఎవరు కూల్చారు... ఖచ్చితమైన ప్రకటన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉందని మైసమ్మ గుడులను కుల్చిన వారికి కఠినంగా శిక్షించాలన్నారు. ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్థానిక చౌరస్తా, గాంధీ నగర్ ఎన్టీసీసీ ఏరియాలో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేసి వారి కుటుంబాలను రోడ్డున పడెశారన్నారు. జీవితాలు సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణం చేస్తున్న దుకాణాలు చిరు వ్యాపారులకు ఉచితంగా అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రజ పాలన కాదు పోలీసు పాలన నడుస్తోందని శాంతియుతంగా బీ.ఆర్.ఎస్ పార్టీ చేపట్టిన ఛలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కార్యక్రమాన్ని దౌర్జన్యంగా బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులను అరెస్టు చేయడం దారుణం అన్నారు.రామగుండం లో నడుస్తున్న బుల్డోజర్ పాలనకు ప్రజలు చరమగీతం పడే రోజులు దగ్గరలో ఉన్నాయని చిరు వ్యాపారులకు అండగా మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బోడ్డు రవీందర్ బాదె అంజలి చెలకలపల్లి శ్రీనివాస్ మేడి సదానందం నారాయణదాసు మారుతి నూతి తిరుపతి మేతుకు దేవరాజ్ జక్కుల తిరుపతి దొమ్మేటి వాసు బుర్రి వెంకటేష్ సట్టు శ్రీనివాస్ నీరటి శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ జిట్టవేన ప్రశాంత్ కుమార్ కిరన్ జీ చింటూ ఆవునూరి వెంకటేష్ ముద్దసాని సంధ్యా రెడ్డి లక్ష్మి రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు..!!!

**రామగుండం ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్**





**గోదావరిఖని నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):** ఈరోజు మత్తుపదార్థాల నిర్మూలనపై గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మంగళవారం రామగుండం ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించడం జరిగింది.డ్రగ్స్ కు అలవాటు పడితే మీ చదువులపై ఏకాగ్రత కోల్పోయి, భవిష్యత్తులో మీ లక్ష్యాలను చేరుకోలేరని, డ్రగ్స్ కి బానిస అయి మీ జీవితం నాశనం చేసుకోవద్దని తెలిపారు.డ్రగ్స్ కి అలవాటు పడిన వారిని,డ్రగ్స్ అమ్ముతున్న వారి సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.అలాగే డ్రగ్స్ నిర్మూలన పై పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ .సంజీవ్, సీనియర్ లెక్చరర్ .శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, స్టూడెంట్ కౌన్సిలర్ లు.కనకయ్య,శ్రీగోధా మరియు ఎక్సైజ్ సిబ్బంది రఘు, రాజు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిపై ఘర్షణ

**టీఆర్ఎస్ డి నీలం బిక్షపతి విమర్శలు**




**గోదావరిఖని నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):** టీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించడంపై స్థానిక తెలంగాణ రాష్ట్ర సమితి డెమోక్రసీ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు నీలం బిక్షపతి మండిపడ్డారు.ఈ నిరసనపై తీవ్ర స్థాయిలో విమర్శించారు. ?మాజీ ఎమ్మెల్యే చందర్ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం "సరియైన పద్ధతి కాదు" అని అన్నారు. గత పదేళ్ల టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామగుండం నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, వారి స్వార్థం కోసం పనిచేశారని పేర్కొన్నారు. గతంలో కాంట్రాక్ట్ కార్మికులు 45 రోజులు నిరసన చేస్తూ ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించినప్పుడు, అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న చందర్ వారిని "మీరు సింగరేణి కాంట్రాక్టులు కానే కారు" అని గర్జించి చెప్పారని విమర్శకులు గుర్తు చేశారు.ప్రస్తుత ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కష్టాల గురించి మాట్లాడారని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 20 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని అసెంబ్లీలో ప్రస్తావించిన మక్కన్ సింగ్, గెలిచిన కొన్ని రోజుల వ్యవధిలోనే వారికి దసరా బోనసులు ఇప్పించారని గుర్తు చేశారు. ?ప్రస్తుత ఎమ్మెల్యే హయాంలో రామగుండం చుట్టుపక్కల జరుగుతున్న అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ పనులను చూసి ఓర్వలేకనే టీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారని స్థానిక మండిపడుతున్నాయి. "మంచి నాయకుడిపై అబాండాలు మోపాలని చూస్తున్న వీరిని ఏమనాలో అర్థం కావడం లేదు" అంటూ నీలం బిక్షపతి విమర్శలు చేశారు.

# అడిషనల్ డిజిపిని కలిసిన మహిళా షూటర్ ఈషా సింగ్



**హైదరాబాద్: క్రైమ్ బ్యూరో, నవంబర్ 25, (పీపుల్స్ న్యూస్ )** మహిళా షూటర్ ఈషా సింగ్ మంగళవారం శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ ను డిజిపి కార్యాలయంలో కలిశారు. ఇటీవల ఈజిప్ట్ దేశ రాజధాని కైరో లో జరిగిన ప్రపంచ షూటింగ్ పోటీలలో బ్రాంజ్ మెడల్ గెలుచుకోవడంతో పాటు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మిక్స్డ్ బృందం పోటీలలో మరో రెండు సిల్వర్ మెడల్స్ ని గెలుచుకున్నారు. దాదాపు 70 దేశాల నుండి 700 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో 3 బహుమతులు గెలుచుకున్న ఈషా సింగ్ ని అడిషనల్ డీజీపీ మహేష్ ఎం భగవత్ అభినందించారు.

# అభివృద్ధి పనులు ప్రణాళికలు రూపొందిస్తున్నాం



**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**











**పటాన్ చెరు, నవంబర్ 25, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో 23 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువలు, అంతర్గత రహదారుల మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భువన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కిర్బీ పరిశ్రమ నుండి త్యాసారం మీదుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వరకు వెళ్లే రహదారిలో రెండు కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే జి ఎం ఆర్ మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీలతో పాటు విలీన గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, పంచాయతీరాజ్ విభాగం డిఈ సురేష్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, గడ్డం శ్రీశైలం, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు అండగా ఉంటాం

**మహేశ్వరం పోలిస్టేషన్ సిఐ హెచ్.వెంకటేశ్వర్లు.**














**రాచకొండ, క్రైమ్ బ్యూరో, నవంబర్ 25, (పీపుల్స్ న్యూస్ ) :** 60 ఏళ్లు పైబడిన వృద్ధుల వివరాలను తీసుకొని వాళ్లకు 24/7 అండగా ఉంటామని మహేశ్వరం పోలిస్టేషన్ సిఐ హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు రాచకొండ పోలీస్ కమీషనరేట్ సెక్యూరిటీ కౌన్సిల్ గోల్డెన్ కేర్ ను మహేశ్వరం డిసిపి కె.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మహేశ్వరం పోలిస్టేషన్ సిఐ హెచ్.వెంకటేశ్వర్లు మహేశ్వరం పిఎస్ పరిధిలో ఒంటరిగా ఉన్న, వాళ్లకు నిత్యావసర సరుకులు, పండ్లు, అనారోగ్యంగా ఉన్నవారికి మెడిసిన్స్ ఇవ్వడంతో పాటు, ప్రస్తుతం చలి కాలం కావడంతో చలికి ఇబ్బంది పడుతుండటం చూసి వాళ్లకు రగ్గులను, స్వెటర్స్ ను ఇవ్వడం జరిగింది. వృద్ధ మహిళలను , పురుషులను మహేశ్వరం సిఐ, సెక్టార్ ఎస్సై, పీటర్ మొబైల్ సిబ్బంది వారానికి రెండుసార్లు వాళ్లను సందర్శించి వాళ్ళ యొక్క బాగోగులు తెలుసుకొని భరోసా కల్పిస్తున్నారన్నారు. వృద్ధులు సహాయం కోసం సీనియర్ సిటిజన్ హెల్ప్లైన్ %-%14567 లేదా రాచకొండ వాట్సాప్ నంబర్ %-% 8712662111 ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.

# డిజిపి కార్యాలయంలో ఐపిఎస్ ప్రొబేషనరీ ఆఫీసర్ల ఓరియంటేషన్





**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):** రాష్ట్రానికి కేటాయించిన ప్రొబేషనరీ ఐపిఎస్ అధికారులకు ఒక్క రోజు ఓరియంటేషన్ కార్యక్రమం మంగళవారం నాడు డీజీపీ కార్యాలయంలో జరిగింది. మందారే సోహం సునీల్(2023 బ్యాచ్) రాహుల్ కాంత్(2023), అయషా ఫాతిమా(2023 బ్యాచ్) ,మనీషా నెహ్రా (2024 బ్యాచ్ )లు డీజీపీ కార్యాలయంలో వివిధ విభాగాలను సందర్శించి అక్కడ పనితీరును తెలుసుకున్నారు. మొదటగా శాంతిభద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ ను కలిసి శాంతి భద్రతల ను పర్యవేక్షించే విధానాన్ని, ఎదుర్కోవాల్సిన అంశాలు గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా, రాష్ట్రంలో ఆర్గనైజేషన్ సెటప్ గురించి శాంతి భద్రతల ఏఐజి రమణ కుమార్, పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగల గురించి టెక్నికల్ సర్వీసెస్ అడిషనల్ డిజిపి వి.వి.శ్రీనివాసరావు, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ గురించి ఐజిపి (పి అండ్ ఎల్) ఎం .రమేష్, ఆర్గనైజేషన్ కార్యకలాపాలపై అడిషన్ డిజిపి స్వాతి లక్రా, మహిళా భద్రతా విభాగం చర్యల గురించి అడిషనల్ డిజిపి చారుసిన్హా లను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీ లో ఐదు వారాలపాటు శిక్షణ పూర్తి అయిన అనంతరం వీరు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జిల్లా స్థాయి శిక్షణ పొందనున్నారు. మహారాష్ట్ర కు చెందిన మందార సోహం సునీల్ కరీంనగర్ కమిషనరేట్ లోనూ, జార?ండ్ రాష్ట్రానికి చెందిన రాహుల్ కాంత్ అదిలాబాదు జిల్లాలోనూ, మధ్యప్రదేశ్ కు చెందిన ఆయాస ఫాతిమా సిద్దిపేట కమిషనరేట్ లోనూ, రాజస్థాన్ కు చెందిన మనీష్ నెహ్రా ములుగు జిల్లాలో శిక్షణ పొందనున్నారు.

# కస్టడీలో జరిగే హింస, మరణాలు వ్యవస్థకే మచ్చ

రాజస్థాన్ : పోలీస్‌కస్టడీలో జరిగే హింస, మరణాలు వ్యవస్థకే 'మచ్చ' అని, దీనిని దేశం సహించదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పోలీసు స్టేషన్లలో సీసీటీవీలు పనిచేయకపోవడాన్ని సుమోటో కేసుగా తీసుకున్న సుప్రీంకోర్టు మంగళవారం దానిపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాజస్థాన్‌లో గడచిన 8 నెలల్లో పోలీసు కస్టడీలో 11 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది.జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ద్విసభ్య ధర్మాసనం మంగళవారం ఈ కేసు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, కస్టడీ మరణాలను ఎవరూ సమర్థించరని, సమర్థించడానికి కూడా ప్రయత్నించలేరని అన్నారు.ఎందుకు అంత తేలికగా తీసుకుంటున్నారుకస్టడీ మరణాలపై కేంద్రం ఎందుకు అఫిడవిట్ దాఖలు చేయలేదని కూడా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. "కేంద్రం ఈ కోర్టును ఎందుకు తేలికగా తీసుకుంటోంది' అని జస్టిస్ విక్రమ్ నాథ్ అడిగారు. దీనితో 'కోర్టును ఎవరూ తేలికగా తీసుకోలేరని' తుషార్ మెహతా అన్నారు. కేంద్రం మూడు వారాల్లోగా కంప్లియెన్స్‌అఫిడవిట్ దాఖలు చేస్తుందని చెప్పారు.'2025లో మొదటి ఎనిమిది నెలల్లో రాజస్థాన్ లో పోలీస్ కస్టడీలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వాటిలో 7 ఘటనలు కేవలం ఉదయ్‌పూర్ డివిజన్‌లోనే జరిగాయి' మీడియాలో కథనాలు వచ్చాయి. దీనితో సుప్రీంకోర్టు సెప్టెంబర్ నెలలో దీనిని సుమోటోగా స్వీకరించింది.వాస్తవానికి 2018లోనే సుప్రీంకోర్టు



పోలీసు స్టేషన్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. మానవ హక్కుల ఉల్లంఘనలను తనిఖీ చేయడానికి వీలుగా పోలీసు స్టేషన్‌లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది.ఇక మంగళవారం సుప్రీంకోర్టు మరో కేసు (2020 ఉత్తర్వులు) విషయంలో అమికస్ క్యూరీగా సుప్రీంకోర్టుకు సాయం చేస్తున్న సీనియర్‌న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు కూడా విన్నది. ఈ క్రమంలోనే సీబీఐ, ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సహా అన్ని దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు, రికార్డింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. అమెరికాలో ప్రత్యక్ష ప్రసారంవిచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికాలోని పోలీసు స్టేషన్లలో, జైళ్లలోని జరిగే వాటిని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారని పేర్కొంది. దీనితో 'అమెరికాలో దాదాపు రిసాం స్థాయి సౌకర్యాలు అందిస్తున్న ప్రైవేట్ జైళ్లు కూడా ఉన్నాయని' సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పారు."కస్టడీలో హింస, మరణాలపై సమోటో రిట్ పిటిషన్‌పై 11 రాష్ట్రాలు మాత్రమే సమ్మతి అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇంకా అఫిడవిట్‌లను దాఖలు చేయలేదు. ఇందులో యూనియన్ ఆఫ్ ఇండియా కూడా ఉంది" అని సర్వోన్నత న్యాయస్థానం తన ఉత్తర్వులో పేర్కొంది. అందుకే ఇంకా అఫిడవిట్లు దాఖలు చేయని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మూడు వారాల సమయం మంజూరు చేస్తూ, తదుపరి విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేసింది. ఒకవేళ గడువులోగా అఫిడవిట్లు దాఖలు చేయకపోతే, ఆ రాష్ట్రాల, యూటీల హోంశాఖలోని ప్రధాన కార్యదర్శులు కోర్టు ముందు హాజరు కావాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# చెన్నై మినహా ఇతర నగరాలకు మెట్రోరైలు సర్వీసులు అవసరమా



చెన్నై: రాజధాని నగరం చెన్నై మినహా రాష్ట్రంలోని ఇతర నగరాలకు మెట్రోరైలు అవసరమా? అని రాష్ట్ర ప్రభుత్వం బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, తనకు సంబంధించినంతవరకూ ఇతర నగరాలలో మెట్రోరైలు సర్వీసులు అనవసరమేనని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరంఅన్నారు. శివగంగ వద్ద సోమవారం జరిగిన ఓ వివాహ వేడుకలకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ బిహార్‌లో నితీష్ కుమార్ ఎంతకాలం ఆ రాష్ట్రానికి సీఎంగా ఉంటారో చెప్పలేమని, కేంద్రంలోని బీజేపీ చేతుల్లోనే ఆ సీఎం భవిష్యత్ ఆధారపడి ఉందని చెప్పారు. ఇండోర్, ఆగ్రా నగరాల్లోని మెట్రోరైలు సేవలు తీవ్ర నష్టాల్లో కొనసాగుతున్నాయని, అలాంటి పరిస్థితులు తమిళనాట రాకూడదని, కనుకనే తాను చెన్నై మినహా ఇతర నగరాలలో మెట్రోరైలు సర్వీసులు అనవసరమేనని కార్తీ చిదంబరం వివరణ ఇచ్చారు.5 నెలల వరకు మోదీకి దక్షిణాది వంటకాలే ఇష్టంప్రధాని నరేంద్రమోదీ రాబోవు ఐదు నెలల వరకు కేరళ, తమిళనాడు, అసోం, పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి వంటకాలే ఆరగించనున్నారని, తమిళ భాష, తమిళ సంస్కృతి గురించి ప్రతి సభలోనూ ఎలుగెత్తి చాటుతారని కార్తీ చిదంబరం యెద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ఆరుమాసాలే ఉండటంతో మోదీ ఐదు నెలల దాకా దక్షిణభారత ప్రజల సంస్కృతిని గుర్తుకు తెచ్చే దుస్తులనే ధరిస్తారని, తమిళనాడుకు వస్తే అంగవస్త్రం ధరించి తమిళులపై ప్రేమాభిమానాలను చాటుకుంటారని ఛలోక్తి విసిరారు.

# మల్లికార్జున్ ఖర్గేతో డీకే శివకుమార్ కీలక భేటీ

కర్నాటక: ముఖ్యమంత్రి మార్పుపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతున్నది. సీఎం సిద్ధరామయ్య తర్వాత డీకే శివకుమార్ మంగళవారం బెంగళూరులో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో సమావేశమయ్యారు. పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఢిల్లీకి బయలుదేరే ముందు ఈ సమావేశం జరిగిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. సమావేశం తర్వాత ఇద్దరూ ఒకే కారులో విమానాశ్రయానికి వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తయ్యింది. దాంతో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు తీవ్రమయ్యాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తర్వాత సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగాలని ఒప్పందం చేసుకున్నట్లుగా వార్తలు వచ్చాయి.రాబోయే రెండున్నరేళ్ల పాటు డీకే శివకుమార్ సీఎం పదవి చేపడుతారా? అన్న చర్చలు సాగుతున్నాయి. సోమవారం ఖర్గేతో సమావేశం అనంతరం సిద్ధరామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటుంది. ఏ నిర్ణయం తీసుకున్నా నేను దాన్ని అంగీకరించాలి. శివకుమార్ అలాగే చేయాలి' అని పేర్కొన్నారు.



అయితే, శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారా? అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అధిష్టానం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు కొద్ది నెలల కిందట అంగీకారం తెలిపింది. కానీ ప్రభుత్వం రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న తర్వాత మార్పు జరుగుతుందని తెలిపారు. హైకమాండ్ నిర్ణయించిందే చెల్లుబాటు అవుతుందన్నారు. అయితే, గతవారం డీకే శివకుమార్ మద్దతు ఇస్తున్న కొందరు ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో సమావేశ మయ్యారు. సిద్ధరామయ్య బెంగళూరులో ఖర్గేతో గంటకుపైగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ కోరుకుంటున్నారని.. శివకుమార్‌కు సీఎం పదవిపై నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటు న్నారని సంబంధిత వర్గాలు సూచిస్తున్నాయి. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు హైకమాండ్ ఆమోదం తెలిపితే.. సిద్ధరామయ్య తన ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నట్లు అవుతుంది. దాంతో శివకుమార్ సీఎం అయ్యే అవకాశాలు తగ్గుతాయి. శివకుమార్‌కు మద్దతుగా ఇటీవల మరో ఆరుగురు ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారని, త్వరలోనే మరికొందరు ఎమ్మెల్యేలు అధిష్టాన్ని కలిసే అవకాశం ఉందని భావిస్తున్నారు. శివకుమార్‌ను సీఎంగా నియమించాలనే తమ డిమాండ్‌ను ఎమ్మెల్యేలు హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు.

# ఓట్ల తొలగింపు అంశంపై ఎన్నికల అధికారి క్లారిటీ



చెన్నై: ఎలాంటి విచారణ జరపకుండా ఓటరు జాబితా నుండి ఓటర్‌ను తొలగించడం సాధ్యం కాదని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 6.16కోట్ల ఓటర్లకు దరఖాస్తు ఫారాలు పంపిణీ చేసినట్లు వివరించారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో, కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పనులు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో సర్‌కు సంబంధించి సచివాలయంలో సోమవారం ఉదయం ఈసీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అర్చనా పట్నాయక్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు నేతలు సర్ ప్రక్రియపై అడిగిన ప్రశ్నలకు ఆమె వివరణ ఇచ్చారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 234 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాల ద్వారా సుమారు 50శాతం ఫారాలను స్వీకరించినట్లు తెలిపారు.ఎలాంటి విచారణ లేకుండా ఓటరు జాబితా నుండి ఓటర్లను తొలగించడం సాధ్యం కాదన్నా రు. 68,647 మంది బీఎల్వోలు సహా 2.45 లక్షల మంది సర్ విధుల్లో పాల్గొంటున్నారని, దేశంలో తమిళనాడులో మాత్రమే సర్‌పై ఎక్కువ మంది బీఎల్వోలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. చెన్నైలో 96 శాతానికి పైగా సర్ దరఖాస్తు ఫారాల వినియోగం జరిగిందని, పూర్తిచేసిన ఫారాల స్వీకరణ గడువు పొడిగించే లేదన్నారు.

# కోటి ఉద్యోగాలు కొత్తగా టెక్ హబ్ నితీశ్ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం అనంతరం నితీశ్ కుమార్ మంత్రివర్గం మంగళవారంనాడు తొలిసారి సమావేశమైంది. నితీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటి ఉద్యోగాలు కల్పించాలని, 'ఈస్ట్రన్ ఇండియా టెక్ హబ్'గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సమావేశానంతరం బిహార్ చీఫ్ సెక్రటరీ ప్రత్యయ్ అమ్రిత్ ఆ వివరాలను మీడియాకు తెలిపారు. విస్తృత ఉద్యోగావకాశాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధిపై సమావేశంలో కీలకంగా చర్చ జరిగినట్టు ఆయన చెప్పారు.డిఫెన్స్ కారిడార్, సెమీకండక్టర్ తయారీ పార్క్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు, మెగా టెక్ సిటీ, ఫిట్‌నెస్ సిటీ ఏర్పాటుతో బీహార్‌ను ఈస్ట్రన్ ఇండియా టెక్ హబ్‌గా తయారు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు సీఎస్ తెలిపారు. న్యూఏజ్ ఎకానమీ కింద రాబోయే ఐదేళ్లలో గ్లోబల్ వర్క్‌ప్లేస్‌గా బీహార్‌ను అభివృద్ధి చేయనున్నామని, ఈ లక్ష్య సాధనకు డెడికేటెడ్ కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.



స్టార్టప్ డొమైన్‌లో రాష్ట్రంలోని ప్రతిభావంతులు, యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా ప్రణాళికలు రూపొందించేందుకు ఒక కమిటీని ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. ఏఐ డొమైన్‌లో కూడా బీహార్‌ను లీడింగ్ స్టేట్‌గా తీర్చిదిద్దనున్నామని, ఇందుకు అవసరమైన ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సీఎస్ తెలిపారు.సోనెపూర్, సీతామర్హితో సహా 12 సిటీల్లో గ్రీన్‌ఫీల్డ్ టౌన్‌షిప్ ప్రాజెక్టులను ప్రారంభించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మూతపడిన 9 చక్కెర మిల్లులను పునరుద్ధరించాలని, 25 కొత్త మిల్లలను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని సెక్రటరీ వివరించారు.

# మంత్రి సంచలన కామెంట్స్ బీజేపీకి 'సి' టీం టీవీకే పార్టీ

చెన్నై: డీఎంకేని చిత్తుగా ఓడిస్తానని, ఆ పార్టీని అడ్రస్ లేకుండా చేస్తానని టీవీకే నేత విజయ్ చేస్తున్న ప్రగల్భాలను గమనించి అందరూ నవ్వుకుంటున్నారని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి రఘుపతి విమర్శించారు. పుదుకోటలో సోమవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీవీకే(టాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని 75 యేళ్లుగా సుస్థిరమైన ప్రాంతీయ పార్టీగా ఉన్న డీఎంకేని పత్తా లేకుండా చేస్తామని బెదిరించిన రాజకీయ దిగ్గజాలంతా పత్తాలేకుండా పోయారనే విషయం విజయ్‌కి తెలియడం లేదన్నారు.డీఎంకేతో తలపడితే టీవీకే చిత్తుగా ఓడిపోతుందన్నారు. ప్రచార సభలలో చిన్న తొక్కిసలాట జరిగితే విజయ్‌లా పారిపోయే నేతలెవరూ డీఎంకేలో లేరన్నారు. అటు అన్నాడీఎంకేని, ఇటు బీజేపీని విమర్శించని టీవీకే బీజేపీకి సీ–టీమ్‌లాగే వ్యవహరిస్తోందన్నారు.

# కన్‌ఫ్యూజన్‌కు ఫుల్ స్టాప్ పెట్టేలా ఏదో ఒక నిర్ణయం తీసుకోండి

కర్ణాటక : కాంగ్రెస్‌లో నవంబర్ సంక్షోభం ఇంకా కొలిక్కి రావడం లేదు. ముఖ్యమంత్రి మార్పు జరుగుతుందని ఎడతెగకుండా వస్తోన్న ఊహాగానాలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి స్పందించారు. ఈ అయోమయానికి తెరదించేలా కాంగ్రెస్ అధిష్ఠానం ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు. ముఖ్య మంత్రి మార్పు విషయంలో అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. శాసనసభ్యులకు పార్టీ అగ్రనాయకత్వాన్ని కలిసే స్వేచ్ఛ, వారి అభిప్రాయాలు చెప్పే హక్కు ఉందని చెప్పారు. డిప్యూటీ సీఎం శివకుమార్?కు మద్దతుగా పలువురు ఎమ్మెల్యేలు దిల్లీకి వెళ్లారనే ప్రశ్నించగా ఈ మేరకు సమాధానం ఇచ్చారు.దిల్లీకి డీకే ఎమ్మెల్యేల బృందంగతవారం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు మద్దతుగా కొందరు ఎమ్మెల్యేలు దిల్లీకి వెళ్లగా సోమవారం మరికొందరు ఎమ్మెల్యేలు ఇదే బాటపట్టారు. వీరంతా అధిష్ఠానంతో చర్చించగా, ఇంకా మరికొందరు ఎమ్మెల్యేలు దిల్లీకి వెళ్లనున్నట్లు చెబుతున్నారు. అయితే, బెంగళూరుకు వచ్చిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో డీకే శివకుమార్? భేటీ కాలేదు. దీనిపై ప్రశ్నించగా, భేటీ కాకపోవడానికి ప్రత్యేక కారణాలేవీ లేవని, పదేపదే ఆయన్ను ఇబ్బంది పెట్టడం సరికాదని చెప్పారు. ఆ తర్వాత దిల్లీకి వెళ్తున్న ఖర్గేను విమానాశ్రయానికి వెళ్లి సాగనంపారు. ఆయన దిల్లీ వెళ్లాక నేరుగా మాట్లాడతానని డీకే స్పష్టం చేశారు.కాగా, కర్ణాటక కాంగ్రెస్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి ఒకట్రెండు రోజుల్లో తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటన ముగించుకుని మంగళవారం దిల్లీకి చేరుకోనున్నారు. దీంతో ఆయన సమక్షంలోనే రాష్ట్ర రాజకీయ పరిణామాలపై చర్చించేందుకు రంగం సిద్ధమైంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గత నాలుగు రోజులుగా బెంగళూరులోనే ఉండి, రాష్ట్ర రాజకీయాలపై సమీక్షించారు.



మంగళవారం దిల్లీకి చేరుకుని పార్టీ అగ్రనేతలతో ఆయన భేటీ కానున్నట్లు తెలిసింది. మరోవైపు పార్టీ కార్యఈ ఊహాగానాలపై సిద్ధరామయ్య మరోసారి స్పందించారు. ఆ వార్తలకు శుభం కార్డు వేసేలా త్వరలో నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్.. గద్దెనెక్కిన నాటి నుంచి రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. నవంబర్ 20తో ఆ రెండున్నరేళ్ల గడువు ముగిసింది. దాంతో కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి.ఈ క్రమంలో ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని సిద్ధరామయ్య, పూర్తికాలం సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగుతారని డీకే ప్రకటించి వివాదానికి తెరదించినట్లే కనిపించారు. కానీ డీకే మరోవైపు సీఎం పదవిపై పరోక్షంగా ఆశను వ్యక్తంచేస్తున్నారు. దాంతో ఆయన మద్దతుదారులు డీకేకు సీఎం పదవి కట్టబెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వారిని కట్టడిచేసేందుకు డీకే నిరాకరిస్తున్నారు. ఈ క్రమంలో కన్ఫ్యూజన్‌కు త్వరలో తెరదించాలని సిద్ధరామయ్య హైకమాండ్‌ను కోరారు.నిర్వాహక కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వయనాడ్‌కు వెళ్తూ మధ్యలో బెంగళూరులో పార్టీ నేతలతో చర్చించనున్నారు. వీరి నుంచి సమాచారాన్ని సేకరించిన తర్వాత రాహుల్ గాంధీ ఓ నిర్ణయానికి రావొచ్చని భావిస్తున్నారు. అంతకుముందు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలపై కొత్త చర్చకు తెరతీసేలా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తే, ఐదేళ్లు సీఎంగా తానే కొనసాగుతానని చెప్పారు. సీఎం మార్పుపై తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వంపై ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. దానిని తాను, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంగీకరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మరోవైపు కర్ణాటక రాజకీయాల్లో మరికొన్ని రోజుల్లో కీలక పరిణామాలు జరగనున్నాయని విపక్ష నేతలు జోస్యం చెప్తున్నారు. "కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా తీవ్ర గందరగోళంలో ఉంది. మరికొన్ని నెలల్లో అనూహ్య పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీయవచ్చు" అని కేంద్ర మంత్రి, జేడీ (ఎస్) అధ్యక్షుడు కుమారస్వామి అన్నారు.2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? ఘన విజయం సాధించింది. అయితే, కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ జరుగుతుందని ప్రచారం సాగుతోంది. నవంబర్ 20తో ఆ రెండున్నరేళ్ల గడువు కాస్త ముగియడంతో కర్ణాటక రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఐదేళ్లూ సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగుతారని ఒకవైపు డిప్యూటీ సీఎం డీకే చెబుతున్నా, మరోవైపు సీఎం పదవిపై ఆశను పరోక్షంగా వ్యక్తంచేస్తున్నారు.

# సైకిల్ యాత్ర లో తెలంగాణ పోలీస్ అథ్లెట్



హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, నవంబర్ 25 (పీపుల్స్ న్యూస్):కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జాతీయ స్థాయిలో నిర్వహించిన సైకిల్ యాత్ర లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన పోలీస్ సైక్లింగ్ అథ్లెట్ పాల్గొన్నారు. యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో, ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ తో అనుబంధంగా, ఎ రైడ్ ఫర్ యూనిటీ పేరుతో నిర్వహిస్తున్న ఈ సైక్లింగ్ యాత్రను నిర్వహిస్తున్నారు. భారత దేశ ఐక్యతకు ప్రతీకగా అయిన సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ సైకిల్ యాత్రను నిర్వహించారు. రెగల్లా గోపీ, పి సి 3360, సి ఏ ఆర్ ఖమ్మం యూనిట్‌కు చెందిన పోలీసు సిబ్బంది. సైక్లింగ్ విభాగంలో ప్రతిభను చాటుకుంటూ ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి సైక్లింగ్ యాత్రలో పాల్గొన్నారు. పోలీస్ సేవలో క్రమశిక్షణ, ధైర్యం, మానసిక దృఢత్వంతో పాటు శారీరక సామర్థ్యాన్ని నిరూపించేలా గోపీ పాల్గొనడం రాష్ట్ర పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలుస్తుందని ఐజిపి స్పోర్ట్స్ ఎం రమేష్, స్పోర్ట్స్ డి ఎస్ పి ఆర్ వి రామ రావు, ఆర్ ఐ మధులు కానిస్టేబుల్ గోపిని ప్రశంసించారు.

# తెలంగాణలో మొదలవుతున్న పంచాయితీ !

పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా అధికార పార్టీల పావులు కదుపుతోంది. రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కొడంగల్ సభలో స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలయ్యింది. ఊరూవాడా ఈ జాతర సాగుతోంది. మంగళవారం నుంచి మహిళలకు వడ్డీరహిత రుణాల జాతర మొదలయ్యింది. నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ పనిలో పడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం మరోవైపు సాగుతోంది. ఇదంతా కేవలం పంచాయితీ ఎన్నికల కోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లు వెనక్కి పోయాయి. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఉరిమురిమి మంగళం మీద పడ్డట్లు రిజర్వేషన్లు అమలు కాకపోవ డానికి బిజెపి కారణమని తప్పించుకోజూస్తున్నారు. 42శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. దానిని ఎలా అమలు చేస్తారో కూడా తెలియకుండా నానా రకాల ఫీట్లు చేసి, చివరకు కోర్టుల్లో భంగపాటుకు గురయ్యారు. కేంద్రం ఆమోదించకపోవడం వల్లనే ఇలా జరిగిందని సాకులు చూపారు. నిజంగానే రిజర్వేషన్ల వ్యవహారం ఎలా ఉంటుందో తెలియంది కాదు. 50 శాతంనకు మించి రిజర్వేషన్లు అమలు చేయడం కుదరదు. దీనికి నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పక్కన పెట్టి లాయర్లకు, కోర్టులకు డబ్బులు తగలేసి, చివరకు ఎన్నికలు ఆసల్యంగా జరపడానికి సిద్ధం అయ్యారు. అదికూడా నిధులు రాకపోతే ఎలా అన్న మీమాంసలో ముందుకు వెళ్లడం తప్ప చిత్తశుద్దితో కాదు. పంచాయితీల పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్ల పేరిట నానా హంగామా చేసి, ఇప్పుడు



మళ్లీ పాతపద్దతి లోనే పంచాయితీ ఎన్నికలకు సిద్ధం అయ్యారు. మొత్తంగా ఇదంతా ఊహించినట్టే జరిగింది. 42 శాతం కోటా పేరిట ఊదరగొట్టి.. చివరికి పాత పద్ధతిలో 25 శాతానికి బీసీ కోటాను పరిమితం చేసి ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపోతే బిసి కులగణన పేరుతోనూ నానా విధాలుగా వక్రీకరణలు జరిగాయి. అసలు సర్వే సంపూర్ణంగా సాగలేదు. 1948 చట్టం ప్రకారం జనాభా గణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండకపోవడమేగాక, అమలు చేసే అవకాశం కూడా లేదు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వమే గణాంకాల సేకరణ చట్టం-2008 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు డాటా సేకరణకు కొన్ని పరిమిత అధికారాలను బదలాయించింది. ఒకవేళ రాష్ట్రం నిర్వహించాలని భావించినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అంతేకాదు, సేకరించిన డాటా వెల్లడిపై కూడా అనేక ఆంక్షలను విధించింది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించి అందరినీ మభ్యపెట్టిందని విపక్షాలు ఇప్పటికే ఆరోపించాయి. కేంద్రం సర్వేకు అంగీకరించడంతో అదీ తమ ఘనతే అని చెప్పు కున్నారు. కేంద్రం మెడలు వంచామని బుకాయించారు. రాహుల్ నామ జపంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో పూర్తి గందరగోళం నెలకొన్నది. సర్కారు జారీచేసిన మార్గదర్శ కాలకు విరుద్ధంగా జిల్లాల్లో ఎక్కడికక్కడ అధికారులు ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. తొలిదశలో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీలు ఒక్కరూ లేనిచోట కూడా ఆ వర్గాలకు స్థానాలను రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్టీలే ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం చూశాం. ఇప్పుడు కూడా అలాంటి విమర్శలే వస్తున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 50 శాతానికి మించకుండా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో-46ను విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు ఆర్డీవోలు, వార్డు మెంబర్ల స్థానాలకు ఎంపీడీవోలు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. రిజర్వేషన్లను ఏప్రాతిపదికగా నిర్ణయించాలో సర్కారు మార్గదర్శ కాల్లో పేర్కొన్నది. జనాభా దామాషా ప్రకారం తొలుత ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదుపరి మహిళా స్థానాలను ఖరారు చేయాల్సి ఉన్నది. ఆయా స్థానాలకు అనుగుణంగా గ్రామం, మండలం, జిల్లా, ఆపై రాష్ట్రం యూనిట్‌గా నిర్దేశిత కోటా ప్రకారం స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. సగం కంటే ఎక్కువ ఏ జనాభా ఉంటే ఆ వర్గానికి మొదటి ప్రాధాన్యంగా స్థానాలను రిజర్వ్ చేస్తూ వెళ్తుంటారు. ఇదీ ఆయా స్థానాల రిజర్వేషన్లకు అనుసరించే పక్రియ. ఎప్పుడూ ఇదే పద్ధతిని అవలంబిస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోనూ ఎస్టీలకు మొత్తం స్థానాల్లో సగానికి తగ్గకుండా ఉండాలి. వందశాతం ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తంగా వారికే కేటాయించాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే వార్డు మెంబర్ స్థానాలకు ఇంటింటి సర్వే-2024 లెక్కలను, సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, ఇంటింటి సర్వే-2024 లెక్కలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు మొత్తంగా గందర గోళంగా మారిందని తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా సీట్లను అలాట్ చేశారనే విమర్శలొస్తున్నాయి. అనేకచోట్ల గందరగోళంగా జరిగిందంటూ ఆశావహులు ఇప్పటికే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ఞజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే పలు జిల్లాల్లో సర్పంచ్, వార్డుమెంబర్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అన్ని జిల్లాల్లో బీసీ కోటాను తగ్గించి జనరల్ కోటను పెంచారని బీసీ సంఘాలు చెప్తున్నాయి. రొటేషన్ ముసుగులో బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెడుతున్నారని మండిపడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు వస్తున్న విమర్శలు, ఆందోళనలకు ప్రభుత్వం సమాధానం ఇచ్చుకోవాలి.

# రిజర్వేషన్లలో బిసిలకు న్యాయం దక్కేనా..

**పంచాయితీల్లో బిసిల కోటాపై సర్వత్రా అనుమానాలు**

**పలుచోట్ల తప్పల తడకగా సాగిందంటూ నిరసనలు**

**హైదరాబాద్,నవంబర్25:** పంచాయితీ ఎన్నికలుకు సంబంధించి బిసి రిజర్వేషన్ల కేటాయింపులో గందరగోళం నెలకొన్నదని పలు బిసి సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కోటా గతం కంటే తగ్గిపోయింది. అన్ని జిల్లాల వివరాలను సేకరించి త్వరలోనే సీఎస్‌ను కలిసి ఫిర్యాదుచేస్తాం అని అంటున్నారు. న్యాయం చేయకుంటే కోర్టుల ద్వారా పోరాటం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలోని బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ అన్యాయంపై తక్షణం స్పందించాలని వారు కోరుతున్నారు. కోటా తగ్గింపునకు వ్యతిరేకంగా 30న చలో హైదరాబాద్ నిర్వహిస్తాం అని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. చాలా జిల్లాల్లో గతంలో కంటే బీసీ కోటా తగ్గిపోయినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. 42 శాతం రిజర్వేషన్లు దేవుడెరుగు కనీసం ఇప్పటికే ఉన్న బీసీ రిజర్వేషన్లకే రాష్ట్ర ప్రభుత్వం గండి కొడుతున్నదని మండిపడ్డారు. వాస్తవంగా 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 18శాతం నుంచి 22.79 వరకు రిజర్వ్ అయ్యాయి.కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అనేక కొత్త పంచాయతీలు ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం బీసీలకు 16 నుంచి 20 శాతానికి మించి రిజర్వేషన్లు దక్కడంలేదని వివరిస్తున్నారు. అనేక డివిజన్లు, మండలాల్లో బీసీలకు ఒకటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని, గత ఎన్నికల్లో కంటే కనీసం రెండు మూడు స్థానాల వరకు బీసీ కోటాను తగ్గించారని ఆందోళన వ్యక్తం చేసారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేస్తూ జీవో-46 విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను, వార్డు మెంబర్ స్థానాలకు 2024 ఇంటింటి సర్వే లెక్కలను పరిగణన లోకి తీసుకోవాలని స్పష్టంచేసింది. అయితే, రాష్ట్రాలు నిర్వహించిన కులగణన సర్వేలకు చట్టబద్ధత లేదని, పారదర్శకత ఉండబోదని, ఆ సర్వే గణాంకాలు చెల్లబోవని కేంద్రం ఇప్పటికే అనేకసార్లు స్పష్టంచేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. జనాభాగణన అంశం 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితాలోని అంశం. గణాంకాల సేకరణ చట్టం-2008 ప్రకారం సర్వే నిర్వహించాలన్నా కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉన్నది. స్వయం ప్రతిపత్తి కలిగిన కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు గణాంకాల సేకరణకు ఒక ప్రభుత్వ శాఖను నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించాలి. నేషనల్ ప్లానింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్‌ఎస్‌ఎస్‌వో తదితర విభాగాల నుంచి రాష్ట్రానికి చెందిన తాజా ఇండ్ల జాబితాను, బ్లాక్‌వారీ గా రూపొందించిన హౌసింగ్ మ్యాపులను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలకు సంబంధించిన స్థితిగతులను తులనాత్మక అధ్యయనం చేయాల్సి ఉంటుంది. తుదకు అన్నింటినీ క్రోడీకరించి, విశ్లేషించి తుదకు కేంద్రం ఆమోదంతో ఆ



గణాంకాలను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకునే అవకాశముంటుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.160 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 2024 నవంబర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో మొత్తంగా 3.7 కోట్ల మంది జనాభా ఉండగా, అందులో 96.9శాతం మందిని సర్వే చేసి వివరాలను సేకరించిందని అంటున్నారు. ఆ లెక్కనే 100 శాతం కరెక్టని కాంగ్రెస్ చెప్పుకుం టోందని అంటున్నారు. అయితే స్థూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ వర్గాల గణాంకాలనే బయటపెట్టింది. కులాలు, ఉపకులాల వారీగా వివరాలను మాత్రం గోప్యంగా దాచిపెట్టింది. పూర్తిస్థాయి నివేదికను వెల్లడించకపోవడం, అభ్యంతరాలను స్వీకరించకపోవడంతో సర్వే గణాంకాలకు సాధికారత లేకుండా పోయిందని పలు బిసి నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, తాజాగా ఆ గణాంకాలనే ప్రామాణికంగా తీసుకుని స్థానిక రిజర్వేషన్లు ఖరారు చేయాలని మార్గదర్శకాలు జారీచేయడంపై చర్చ కొనసాగుతున్నది. కులగణన అంశం పూర్తిగా కేంద్రం పరిధిలోనిదేనని కేంద్రం గతంలోనే స్పష్టంచేసింది. దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనాభా గణనలో కులగణనను కూడా నిర్వహించా లని ఆ కమిటీ నిర్ణయించింది. అందుకు సంబంధించి షెడ్యూల్ ను కూడా ఇప్పటికే ప్రకటించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 2024 ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవడం ఇప్పుడు అనేక వివాదాలకు తావిస్తున్నది. ఈ క్రమంలో యా స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల రొటేషన్ పక్రియను సైతం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారనే ఆరోపణలొస్తున్నాయి. 2019కి ముందు ఏర్పడిన పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు మాత్రమే రొటేషన్ వర్తిస్తుంది. 2019 తరువాత ఏర్పడిన నూతన పంచాయితీలు, మండలాలు, జిల్లాలకు రొటేషన్ వర్తించదు. మొదటినుంచి రోస్టర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. రొటేషన్ ఎలా చేయాలంటే తొలుత ఎస్టీ జనరల్, మహిళలు, ఎస్సీ జనరల్, ఎస్సీ మహిళలు, బీసీ జనరల్, బీసీ మహిళలు, జనరల్ స్థానాలుగా మార్చాలి. ఈ రొటేషన్ క్రమాన్ని కూడా పాటించలేదని తెలుస్తున్నది. అంతేకాకుండా, కొన్ని స్థానాలకు 2011 జనాభాల లెక్కలను, మరికొన్ని స్థానాలకు 2024 ఇంటింటి సర్వే జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం కూడా గందరగోళానికి దారితీసిందని పలువురు వివరిస్తున్నారు. కొన్ని స్థానాల రిజర్వేషన్‌ను మార్పు చేయకుండా యథాతథంగా కొనసాగించారని అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి.

# ఢాకాకు హసీనా అప్పగింత



**• భారత నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి**

**ఢాకా,నవంబర్25:** తమ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌ను తమకు అప్పగించాలని కోరుతు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖ పంపింది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది సర్వత్రా ఆసక్తిగా మారింది. ప్రపంచదేశాలు కూడా దీనిపై ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ విదేశాంగ శాఖ సలహాదారు తౌహిద్ హుస్సేన్ వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో అల్లర్ల నేపథ్యంలో హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. హసీనా పదవీకాలంలో అనేక మంది రాజకీయ కార్యకర్తలు, విమర్శకులు అదృశ్యమయ్యారనే కేసులో బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసిటి) ఆమెకు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు అమలులో భాగంగా భారత్‌కు బంగ్లాదేశ్ ఈ లేఖ పంపినట్లు హుస్సేన్ తెలిపారు. తీర్పు వివరాలు ఉన్న లేఖను కూడా భారత్‌కు పంపినట్లు ఆయన వెల్లడించారు. అసదుజ్జమాన్‌ను కూడా మరణ శిక్ష విధించినయ విషయాన్ని కూడా భారత్‌కు తెలిపామన్నారు.. 'ఈ ఇద్దర్నీ ఆలస్యం చేయకుండా బంగ్లాదేశ్ అధికారులకు అప్పగించాలని మేము భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

# సింగర్ జుబీన్ గార్గ్‌ది ముమ్మాటికీ హత్యే



**అసెంబ్లీలో అసోం సిఎం బిస్వశర్మ వ్యాఖ్య**

**గౌహతి,నవంబర్25:** ప్రముఖ సింగర్ జుబీన్ గార్గ్ మరణంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. జుబీన్ గార్గ్ ప్రమాదవశాత్తూ చనిపోలేదని.. అతడిని హత్య చేశారంటూ అసెంబ్లీ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కూడా ఆయన మీడియా ముందు ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ సారి శాసన సభ వేదికగా జుబీన్ మరణంపై సీఎం హిమంత ఈ సంచలన కామెంట్స్ చేయడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. మంగళవారం అస్సాం అసెంబ్లీలో గార్గ్ మరణం గురించి చర్చించడానికి ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ సందర్భంగా సీఎం హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ.. జుబీన్ గార్గ్ ది ప్రమాదం కాదని, ఆయన్ను చంపేశారని ఆరోపించారు. మరోవైపు గార్గ్ మరణంపై దర్యాప్తు చేస్తున్న ఏకసభ్య కమిషన్ వాంగ్మూలాలు నమోదు చేయడానికి, సాక్ష్యాలను సమర్పించడానికి గడువును డిసెంబర్ 12 వరకు పొడిగించింది. గౌహతి హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ సౌమిత్ర సైకియా నేతృత్వంలోని కమిషన్ నవంబర్ 3 నుంచి విచారణను ప్రారంభించింది. దీనికి సంబంధించిన నివేదికను సమర్పించే గడువు నవంబర్ 21తో ముగిసింది. దీంతో గడువును డిసెంబర్ 12 వరకు పొడిగిస్తూ ఏకసభ్య కమిషన్ సోమవారం నిర్ణయం తీసుకుంది. గార్గ్ మరణంపై అసలు విషయాలు తెలుసుకునేందుకు అస్సాం ప్రభుత్వం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

బుధవారం, నవంబర్ 26, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# టిడిపిలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం

## పోలంరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి



**తంబళ్లపల్లె అన్నమయ్య జిల్లా** : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తంబళ్లపల్లె పరిశీలకుడు పోలంరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం మల్లయ్య కొండ కింద టిడిపి మండల కమిటీ ఎన్నిక ప్రక్రియ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి క్రమశిక్షణ కు మారుపేరని గ్రూపు రాజకీయాలు తగవని కార్యకర్తల అభిప్రాయ సేకరణతో అధిష్టానం ఆదేశాల మేరకు మండల కమిటీ ఎన్నిక జరుగుతుందన్నారు. కార్యవర్గం ఎవరైనా ప్రతి కుటుంబ సభ్యుడు పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించడానికి కృషి చేయాలని పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుండెల్లో పెట్టుకుంటుందని హితవు చెప్పారు. స్పెషల్ అబ్జర్వర్ ఆర్టీసీ జోన్ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ పార్టీలో అలకలు మాని ఐకమత్యంతో పని చేయాలని మండలంలో అన్ని విభాగాలలో మొత్తం 974 మంది పార్టీ పదవులు ఉంటాయని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుం దన్నారు. పార్టీ పదవులు కోసం కచ్చితంగా సభ్యత్వంతో పాటు కే ఎస్ ఎస్ సభ్యుడై ఉండి పార్టీ కోసం కష్టపడి ఉండాలన్నారు. మండల అబ్జర్వర్ టీజే వెంకటేష్ మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు మండల కమిటీ ఎన్నిక జరుగుతుందని గతంలో జరిగిన గ్రామ కమిటీలలో లోటుపాట్లు ఉంటే మా దృష్టికి తెస్తే పునః పరిశీలిస్తామని తెలిపారు. అనంతరం మండల పార్టీ కన్వీనర్ పోస్ట్ కు సుమారు 13 మంది దరఖాస్తు చేసుకోగా క్లస్టర్ ఇంచార్జీలు, మండల కమిటీ సభ్యులుగా దరఖాస్తు చేయడానికి టిడిపి సభ్యులు పోటీలు పడ్డారు. మండల కమిటీ ఎన్నికలకు వచ్చిన దరఖాస్తులు అధిష్టానం పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారని నాయకులు, కార్యకర్తలు గ్రూపులు వీడి పార్టీ పటిష్టతతో బాటు ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు, ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి,రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్,రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసి ధర్నాయుడు,మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, తెలుగు యువత నియోజకవర్గం ఉపాధ్యక్షుడు నరసింహులు, క్లస్టర్ ఇన్చార్జీలు బిఎంఆర్, కాలా నారాయణ,బేరి శ్రీనివాసులు, రాజంపేట బిసి కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్, జయరాం రెడ్డి, యువ గళం బాలాజీ,రైతు నాయకుడు ముద్దలదొడ్డి వెంకటరెడ్డి, మదన్ మోహన్ రెడ్డి,బిసి నాయకుడు పురుషోత్తం, మీసాల భాస్కర్ నాయుడు, కోటకొండ చిన్న రెడ్డప్ప, రాజేష్, గురుమూర్తి, కొట్టాల రాము, కుక్క రాజు పల్లి మదన్ మోహన్,ఆదినారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, జగదీష్, భాస్కర్, ఆదిరెడ్డి, రామలింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, వీరాంజనేయులు,మాజీ జెడ్పిటిసి రామచంద్ర, కసెట్టి వెంకటరమణ,పెద్ద వీరభద్ర, గంగిరెడ్డిపల్లి శంకర్ రెడ్డి, శాంతమ్మ, కొట్టాల సుధాకర్, ఐసుల కిట్ట, నిజాముద్దీన్, పీర్ల మాబు, అల్లావుద్దీన్,మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భైరసముద్రం చెరువుకు నీటిని విడుదల చేయించిన నియోజకవర్గ శాసనసభ్యులు సురేంద్ర బాబు



**బ్రహ్మసముద్రం మండలం నవంబర్. 25:** కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేక చొరవ, అధికారులతో జరిపిన సంప్రదింపుల వల్లే నేడు భైరసముద్రం చెరువుకు బీటీపీ జలాలు వచ్చాయని టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పేర్కొన్నారు. మంగళవారం ఆయన భైరసముద్రం గ్రామంలో బీటీపీ కాలువ ద్వారా చెరువుకు నీరు వస్తున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ.. భైరసముద్రం చెరువుకు నీరు అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే సురేంద్ర బాబు స్వయంగా అధికారులతో మాట్లాడి, నీటిని చెరువులోకి విడుదల చేయించారని తెలిపారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగానే కాలువ ద్వారా నీరు పరవళ్లు తొక్కుతూ చెరువుకు చేరుతోందన్నారు. రైతుల మేలు కోసం ప్రభుత్వం, ఎమ్మెల్యే చేస్తున్న ఇటువంటి మంచి పనులను కూడా గమనించి అభినందించాలని,. చెరువు నిండుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రభావతి, BSNL అడ్వైజరీ కమిటీ సభ్యుడు అమర రామ్మోహన్, భైరసముద్రం ఆయకట్టు ఛైర్మెన్ వెంకటేశులు, లక్ష్మన్న, మాజీ ఎంపీటీసీ లింగన్న,సిద్ధప్ప, మండల ప్రధాన కార్యదర్శి తలారి భీమప్ప, సింగిల్ విండో ప్రెసిడెంట్ అంకె ఓబులేసు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కురు గౌడ, గ్రామ కమిటీ అధ్యక్షులు కురు మల్లి, సర్పంచ్ వనిత మల్లికార్జున, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలుహెూలా గ్రామాన్ని సందర్శించిన కాపు

### మీకు ఏ కష్టం వచ్చినా కాపు రామచంద్రారెడ్డి ఉన్నాడన్నది మరిచిపోవద్దు.....





**రాయదుర్గం, నవంబర్ 25:**నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండల పరిధిలోని ఉన్న కలహెూల గ్రామాన్ని మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ శ్రీ వీరన్న గౌడ్ మరియు ఆ గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సందర్శించారు.

ఈ సందర్భంగా కల్లుహెూళ గ్రామ ప్రజల ఉద్దేశించి కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామము అంటే తమకు అభిమానం అని, తమ మీద పెట్టుకున్నటివంటి మీ అభిమానానికి, మీ విశ్వాసానికి,ఎప్పుడు కూడా మా జీవితంలో మర్చిపోలేనిది అని, మీ ప్రేమ అభిమాన అనురాగులకు నేను ఎప్పుడు కూడా కృతజ్ఞుడిని అని తెలిపారు. మీకు ఏ కష్టం వచ్చిన, ఏ ఇబ్బంది కలిగిన ఎప్పుడూ కూడా మీ కాపు రామచంద్రారెడ్డి ఉన్నాడన్నది గ్రామ ప్రజలు మరిచిపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు ఎం.వన్నురస్వామి, ,యు.చంద్రశేఖర్ రెడ్డి, ,శ్ రాళ్ళ తిమ్మరెడ్డి, ఈశ్వర రెడ్డి,,మరియు గ్రామ సర్పంచ్,మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, కాపు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,,,.

# మన దేశంలో చాలా మందికి ఉండే పోషకాహార లోపాలు ఇవే.. వీటిని తగ్గించాలంటే ఏయే ఆహారాలను తినాలి..?



అన్ని రకాల పోషకాలు ఉండే ఆహారాలను రోజూ తీసుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం అన్న విషయం అందరికీ తెలిసిందే. పోషకాలు ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. పోషకాహారం వల్ల మనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు, వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉంటాం. పోషకాల విషయానికి వస్తే కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రోటీన్లతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ముఖ్యమే. ఇవన్నీ ఉండే ఆహారాలను రోజూ తీసుకుంటేనే మనకు మేలు జరుగుతుంది. అయితే పిండి పదార్థాలు, కొవ్వులు, ప్రోటీన్లను చాలా మంది రోజూ తీసుకుంటారు. కానీ విటమిన్లు, మినరల్స్ ను అన్నింటినీ రోజూ భర్తీ చేసేలా మాత్రం ఆహారం తినరు. కానీ మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి కూడా అవసరమే. అయితే మన దేశంలో చాలా మందికి కొన్ని రకాల పోషకాహార లోపాలు కామన్‌గా ఉంటున్నాయి. ఈ లోపాలతో అధిక శాతం మంది బాధపడుతున్నారు.విటమిన్ డి..మన దేశంలో చాలా మంది ఎదుర్కొంటున్న పోషకాహార లోపాల్లో విటమిన్ డి లోపం ప్రథమ స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. ప్రస్తుతం చాలా మందికి కఠిన శ్రమ చేయడం లేదు. దీంతో సూర్య రశ్మిలో గడిపే అవకాశం లభించడం లేదు. ఫలితంగా శరీరం విటమిన్ డిని తయారు చేసుకోవడం లేదు. దీంతో విటమిన్ డి లోపం సమస్య అనేక మందిలో ఏర్పడుతోంది. విటమిన్ డి మనకు సహజసిద్ధంగా లభిస్తుంది. రోజూ ఉదయం కాసేపు శరీరానికి సూర్య రశ్మి తగిలేలా ఎండలో నిలబడాలి. దీని వల్ల శరీరంలో సహజసిద్ధంగా విటమిన్ డి తయారవుతుంది. దీంతో విటమిన్ డి లోపం నుంచి సునాయాసంగా బయట పడవచ్చు. ఇక విటమిన్ డి మనకు పలు ఆహారాల్లోనూ లభిస్తుంది. బెండకాయలు, పాలు, పాల ఉత్పత్తులు, నారింజ పండ్లు, కోడిగుడ్లు, పుట్ట గొడుగులు, చేపలు, కొన్ని రకాల నూనెల్లో మనకు విటమిన్ డి లభిస్తుంది. ఇది మనకు రోజుకు 600 ఐయూ మోతాదులో అవసరం అవుతుంది. కనుక ఆయా ఆహారాలను తీసుకుంటున్నా కూడా విటమిన్ డి లోపం నుంచి బయట పడవచ్చు.విటమిన్ బి12..ఇక మన దేశంలో చాలా మంది ఎదుర్కొంటున్న పోషకాహార లోపాల్లో విటమిన్ బి12 కూడా ఒకటి. ఎక్కువగా శాకాహారులు ఈ విటమిన్ లోపం బారిన పడుతుంటారు. అలాగే థైరాయిడ్ ఉన్నవారు, డయాబెటిస్ ఉన్నవారు, అధికంగా బరువు ఉన్నవారు విటమిన్ బి12 లోపంతో ఇబ్బంది పడుతుంటారు. విటమిన్ బి12 సాధారణంగా మనకు నాన్ వెజ్ ఆహారాల్లో ఎక్కువగా లభిస్తుంది. చికెన్, మటన్, చేపలు, రొయ్యలు, మటన్ లివర్, గుడ్లతోపాటు కొన్ని రకాల వెజ్ ఆహారాల్లోనూ దీన్ని పొందవచ్చు. పుట్టగొడుగులు, విత్తనాలు, నట్స్, సోయా, చీజ్ వంటి ఆహారాల ద్వారా ఇది మనకు లభిస్తుంది. ఇది మనకు రోజుకు 2.4 మైక్రోగ్రాముల మోతాదులో అవసరం అవుతుంది. కనుక ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటుంటే విటమిన్ బి12 లోపాన్ని తగ్గించుకోవచ్చు.ఫోలేట్, ఐరన్..ఇక మన దేశంలో చాలా మందికి ఫోలేట్ లోపం కూడా ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. ఫోలేట్ మనకు రోజుకు 400 ఎంసీజీ మోతాదులో అవసరం అవుతుంది. అదే గర్భిణీలకు అయితే 600 ఎంసీజీ మోతాదులో కావాలి. ఫోలేట్ మనకు ఎక్కువగా ఆకుపచ్చని కూర గాయలు, నిమ్మజాతి పండ్లు, రాజ్మా, కోడిగుడ్లు, పప్పు దినుసులను తినడం ద్వారా లభిస్తుంది. ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటే ఫోలేట్ లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే మన దేశంలో చాలా మందికి ఐరన్ లోపం కూడా ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. ఐరన్ లోపం వల్ల చాలా మంది రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. మహిళలకు ఈ సమస్య అధికంగా ఉంటుంది. కనుక వారు ఐరన్ ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. ఐరన్ మనకు రోజుకు 9 నుంచి 15 మిల్లీగ్రాముల మోతాదులో అవసరం అవుతుంది. పాలకూర, పుంటికూర, డార్క్ చాకొలెట్, దానిమ్మ పండ్లు, యాపిల్స్, టమాటాలు, చేపలు, మటన్, మటన్ లివర్ వంటి ఆహారాలను తినడం వల్ల ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఇలా ఆయా పోషకాల లోపం ఉన్నవారు ఆయా ఆహారాలను తింటుంటే ఆయా పోషకాహార లోపాల నుంచి సులభంగా బయట పడవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# ఏజెన్సీ ప్రాంతంలో అర్ధరాత్రి ట్రాక్టర్ తో గ్రావెల్ మైదాన ప్రాంతానికి జోరుగా తరలింపు.



**అల్లూరి జిల్లా**

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరు పంచాయతీ పజిల్లాబాద్ సెంటర్ నుంచి నాలుగు ట్రాక్టర్లతో అర్ధరాత్రి గ్రావెల్ తరలింపు జరుగుతున్నాయి. ఈ తలలింపుకు ఎటువంటి అనుమతులు ఏజెన్సీ ప్రాంతం నుంచి మైదాన ప్రాంతం కు నాలుగు ట్రాక్టర్లతో విచ్చలవిడిగా మట్టి తరలిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం కొసమెరుపు.

# పెద్దేరు ఆయకట్టు రైతులు తరలిరండి

### చైర్మన్ కొటాల శివకుమార్



**తంబళ్లపల్లె నవంబర్ 25 తంబళ్లపల్లె** మండలం లోని పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ఈనెల 27వ తేదీ ప్రాజెక్టు వద్దకు సాగునీటి చర్చా వేదికకు తరలిరావాలని పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పెద్దేరు ప్రాజెక్ట్ నిండి మొరవ పోతోందని ఆయకట్టులోని సుమారు నాలుగు వేల ఎకరాలు సాగు పై ఆయకట్టు రైతులతో రబీ సాగుపై చర్చా వేదిక జరుగుతుందని ఈ సమీక్షకు ఇరిగేషన్ ఈ.ఈ,డి.ఈ,ఎం.ఈ, ఆయ కట్టు కమిటీ సభ్యులు హాజరవుతారని ప్రాజెక్టు ఆయకట్టులో ప్రతి రైతు పంట సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రైతులు హాజరై సహకరించాలన్నారు.

# స్పెషల్ ఆఫీసర్ ఆదేశాలతో పారిశుద్ధ్యం పనులు



**తంబళ్లపల్లె నవంబర్ 25** తంబళ్లపల్లె క్రాస్ రోడ్ నుండి మోడల్ స్కూల్ వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు వార్తలు ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించిన స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి వెంటనే పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు మంగళవారం పంచాయతీ కార్యదర్శిలు ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాసరావు, పద్మావతి, భాస్కర్ లు పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. సమస్య పరిష్కారం కావడంతో ఎంఈఓ త్యాగరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్, హై స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, ఆర్ఎంపీ డాక్టర్ మున్నా, వైకాపా నాయకుడు ఆధార్ మల్లి, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# పిల్లలు ఏ పొజిషన్‌లో పడుకుంటే మంచిది, ఓ పొజిషన్‌లో పడుకుంటే వారి ప్రాణాలకే నష్టం, అదేంటంటే



ఇంట్లో చిన్నపిల్లలు ఉన్నప్పుడు పేరెంట్స్ ప్రతీ విషయాన్ని గమనిస్తారు. పిల్లలు ఏం తింటారు, ఏం తాగుతారు, ఎంతసేపు ఆడకుంటారు, ఎంతసేపు నిద్రపోతారు ఇలాంటి విషయాలన్నీ గురించి కూడా పేరెంట్స్ ప్రతీ విషయంలో ది బెస్ట్ వారికి అందించాలనుకుంటారు. అందు కోసం పిల్లల నిద్రపోయే విషయంలో కూడా ఏ పొజిషన్‌లో పడుకుంటే మంచిదో అని తెలుసు కోవడం చాలా ముఖ్యమని చెబుతున్నారు పిల్లల డాక్టర్. డాక్టర్ రవి మాలిక్ ప్రకారం, పిల్లలు పడుకునేటప్పుడు సరైన పొజిషన్‌లో పడుకోవాలనిఆ పొజిషన్ ఏదో చెబుతూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేశారు. ఆయన ప్రకారం, పిల్లలు ఏ పొజిషన్‌లో పడుకుంటే మంచిదో తెలుసుకోండి.పిల్లల స్లీపింగ్ పొజిషన్ గురించి వీడియో షేర్ చేసిన రవి మాలిక్ చెబుతున్నారు. ఆయన ప్రకారం, పిల్లల్ని వీపుపై పడుకోవడం మంచిది. ఈ పొజిషన్ చాలా మంచిది. దీని వల్ల పిల్లలు ఈజీగా శ్వాస తీసుకుంటారని డాక్టర్ చెబుతున్నారు. కాబట్టి, వీపుపై పడుకోబెట్టండి. దీంతో వారికి చాలా మంచిది. శ్వాస సమస్యలు దూరమవ్వడమే కాకుండా, ఇతర సమస్యలు రాకుండా హెల్ప్ చేస్తుంది.పిల్లలు నిద్రలో తెలియకుండా బోర్లా పడుతుంటారు. అలాంటప్పుడు తిరిగి మళ్ళీ వారిని వెల్లకిలా పడుకోబెట్టండి.ఎందుకంటే వారికి అదే అలవాటు అవుతుంది. అలా బోర్లా పడుకోవడం అస్సలు మంచిది కాదు. దీని వల్ల చాలా సమస్యలు వస్తాయి.బిడ్డని పడుకోబెట్టే ముందు కొన్నిఫాలో అవ్వాలి. గట్టిగా లేని పరుపుపై పడుకోబెట్టాలి.దిండు వాడొద్దు. ఎందుకంటే వారి మెడ సున్నితంగా ఉంటుంది. కాబట్టి, ఎత్తు మీద కాకుండా చదునైన ఉపరితలంపై ఉంచాలి.అదే విధగా, పిల్లలు పడుకునేటప్పుడు వారి చుట్టూ బొమ్మలు, దిండ్లు, సాఫ్ట్, బరువైన వస్తువులు ఉండొద్దు. పొరపాటున వారిపై పడి గాయాలవ్వడం, శ్వాస ఆడకపోవ డం జరగొచ్చు.అదే విధంగా, పిల్లల్ని అసలే కడుపు మీద పడుకోబెట్టకూడదు. ఇలా పడుకుంటే శ్వాసకోశ వ్యవస్థ ఆగిపోతుంది. సమస్య పెరిగితే సడన్ ఇన్ఫెంట్ డెత్ సిండ్రోమ్ అంటే అంటే ప్రమాదకరమైన సమస్య. కాబట్టి, బిడ్డని కడుపుపై పడుకోబెట్టొద్దు. పిల్లలు మేల్కొని ఉన్నప్పుడే బోర్లా పడేలా చూడండి. రోజుకి 2, 3సార్లు అలా ఉండేలా చూడండి. అప్పుడు మెడ, వీపు, భుజం కండరాలు బలపడతాయి. మనం వారి ఎదురుగా ఉన్నప్పుడే బోర్లా ఉండేలా చూడండి.

## ఉంగుటూరు మండలం గొల్లగూడెంలో డిసెంబర్ 1న ముఖ్యమంత్రి పర్యటన



**ఏలూరు, నవంబర్ 25**
ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గొల్లగూడెం లో డిసెంబర్ 1వ తారీకున ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఆర్డిఓ అచ్యుత అంబరీష్ తదితర జిల్లా అధికారులతో మంగళవారం సభా వేదిక హెలిపాడ్ , బహిరంగ మీటింగ్ కోసం స్థలాన్ని ఎంపిక చేశారు.

## శ్రీ బోయకొండ గంగమ్మ అమ్మవారి విగ్రహ పున: ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం

**రామసముద్రం,నవంబర్25,**
రామసముద్రం మండలం, ఆర్.నడుంపల్లి గ్రామంలోని శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం లో మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి విగ్రహ పున:ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు హోమాలు నిర్వహించి,వేదమంత్రాల నడుమ అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం గ్రామంలోని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని గ్రామంలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.





## కందుల గుండయ్య నాయుడు మృతి: నివాళులర్పించిన విప్ అరవ శ్రీధర్

**మాజీ ఎంపీపీ భౌతికకాయానికి పూలమాల వేసి గౌరవం - ముక్కా వరలక్ష్మి సంతాపం**




**చిట్వేల్, నవంబర్ 25** రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకులు, చిట్వేల్ మండల మాజీ ఎంపీపీ (మండల పరిషత్ అధ్యక్షులు) కందుల గుండయ్య నాయుడు మరణం పట్ల ప్రభుత్వ పెద్దలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.చిట్వేల్ మండలం, కె. కందులవారిపల్లి గ్రామానికి చెందిన గుండయ్య నాయుడు మరణించారని తెలుసుకున్న ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. ఆయన గుండయ్య నాయుడు భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అదేవిధంగా, రైల్వే కోడూరు టీడీపీ ఇన్‌చార్జి మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మి కూడా అక్కడికి చేరుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు గుండయ్య నాయుడు సేవలను స్మరించుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ఆయన పార్టీకి చేసిన సేవలు, ప్రజా నాయకుడిగా ఆయన పాత్ర అపురూపమని కొనియాడారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పార్టీ తరఫున, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ నివాళులర్పించే కార్యక్రమంలో ఎన్డీఏ కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని కందుల గుండయ్య నాయుడు గారికి తుది వీడ్కోలు పలికారు.


## ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను పై జరిగిన దాడికి ఖండిస్తున్నాం..



**అల్లూరి జిల్లా అడ్డతీగల. 26/11/2025**ఏ ఎస్ పి. జిల్లా అధ్యక్షులు. తీగల బాబురావు. రంపచోడవరం మండల నరసాపురం మైనింగ్ మాఫీ పై చర్యలు తీసుకోవాలని. అదేవిధంగా ఆదివాసి చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలని పోరాటం చేస్తున్న ఆదివాసి సంక్షేమ పరిషత్. ఏ ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను పై సాటి ఆదివాసులే దాడి చేయడానికి ఆదివాసి సంక్షేమ పరిషత్. అల్లూరి జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు ఖండించారు. ఆయన మాట్లాడుతూ కుట్ర దారులపై అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని అధికారులు రాజకీయ నాయకులు చేతుల్లో కీలుబొమ్మలుగా మారి అవినీతి పాల్పడుతూ అధికారులు. గిరిజన నేతలకు కలిసి మైనింగ్ మాఫియా అడ్డు వస్తున్న ఆదివాసి నాయకులకు అడ్డుకట్ట వేయడానికి సాటి ఆదివాసులనే రెచ్చగొట్టి అల్లర్లు సృష్టిస్తున్నారు రాష్ట్ర నాయకుడిపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి దాడిలతో ఉద్యమానికి ఆపలేరని వారి గొయ్యి వారే తవ్వుకున్నారని అన్నారు. ముఖ్యంగా ఈ దాడికి కారణమైన రంపచోడవరం తాసిల్దార్. ఏది మైనింగ్ వారి శిక్షణ పడే వరకు వదిలే ప్రసక్తే లేదని హెచ్చించారు.

## సి పి ఆర్ తో గుండెపోటు వ్యక్తులను కాపాడండి

**డాక్టర్ రమేష్ నాథ్**




**కొత్తకోట. నవంబర్ 25** :గుండెపోటు సోకిన వ్యక్తులకు ప్రాథమిక చికిత్స ద్వారా ప్రాణాలను కాపాడాలని డాక్టర్ రమేష్ నాథ్ సూచించారు. మంగళవారం బి.కొత్తకోట సుంకు ఉషా గౌతమి జూనియర్ కళాశాల లో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో లింగుట్ల రిచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. అవగాహన కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు రత్న శేఖర్ విద్యార్థులకు సిపిఆర్ పై ప్రథమ చికిత్స మనిషి రూపంలో ఉన్న బొమ్మ పై సిపిఆర్ ప్రయోగం చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎంతోమంది సిపిఆర్ పై అవగాహన లేక ప్రాణాలు కోల్పోతున్నారని ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తృణప్రాయంగా గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నారని సిపిఆర్ పై అవగాహన పెంచి మానవతా దృక్పథంతో సిపిఆర్ తో ప్రాథమిక వైద్యం చేసి ప్రాణాలు కాపాడుదామని దీనిపై విస్తృతంగా ప్రచారం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుంకు ఉషా గౌతమి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మంజునాథ్, అధ్యాపకులు ఆదిశేషు, సాదిక్, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు ఫయాజ్, నక్క మహేష్, సునీల్, అబ్దుల్లా, నవీన్, కాలేజీ అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం జనసైనికులకు అండగా ఉంటా: ఏపీ

### రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నియోజకవర్గం** :విజయవాడ రూరల్ మండలం,రామవరప్పాడు గ్రామ జనసేన పార్టీ నాయకులు వంగూరు గిరిధర్ నాయుడు గత సంవత్సరం నుండి ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ %డ% గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు గరికిపాటి శివ శంకర్, స్థానిక జనసేన నాయకులతో కలిసి 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఆపదల్లో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే దిశగా తమ వంతు కృషి చేస్తామన్నారు. జనసేన సైనికులకు నాయకులకు కార్యకర్తలకి కచ్చితంగా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి నాని, కొండూరు శ్రీహరి కృష్ణ, చిలుకూరి ఆంజనేయులు, కాట్రగడ్డ రాంబాబు, ఉద్దగిరి సతీశ్ కుమార్ శ్రీ భీమిశెట్టి రవి, సుంకర కోటేశ్వరరావు (బాబు టైలర్ అడకా రాజేష్, నిమ్మల యుగేష్, చిలుకూరి బ్రదర్స్ (సీతారావమ్మ,శివ శంకర్, శివ నాగరాజు, శివరాం ప్రసాద్), దాకరపు మునిరాజ్, బల్లెం శివరామ కృష్ణ, బండి బ్రదర్స్ (సురేష్, రమేష్), సవలం గాంధీ, సుంకర బ్రదర్స్ (వెంకటరావు, వెంకట శివరావ్), మారుబోయిన బ్రదర్స్ (దినేష్, సంజయ్) సింహాద్రి వెంకటేశ్వర రావు, శ్రీ జనార్దన రావు (పంతులు), వంగూరు రామయ్య, శ్రీ యర్రంశెట్టి సుబ్రమణ్యం గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.




## విభిన్న ప్రతిభా వంతులక్రీడా పోటీలను అత్తహసంగా నిర్వహించారు

**ఏలూరు, నవంబర్ 25**విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో అన్నిరంగాల్లో రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. భవిష్యత్తులో వారికి ఏ అవసరం వచ్చిన అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జిల్లాస్థాయి విభిన్న ప్రతిభావంతుల క్రీడాపోటీలను అట్టహాసంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో తొలుత స్విమ్మింగ్ విభాగంలో జాతీయ స్థాయి పతకాలు సాధించిన మాన్విత్ చౌదరిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించే విషయంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. దీనిలో భాగంగానే వారికి ప్రత్యేక పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. దాంతోపాటూ వారికంటూ ప్రత్యేకంగా నిధులను కేటాయించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు పాటుపడుతున్నామన్నారు. ఇదేక్రమంలో తన ఆధ్వర్యంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ట్రైసైకిళ్ళు, వినికిడి యంత్రాలను ఉచితంగా పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమానికి నాంది పలికానన్న ఆయన, ఆ లక్ష్యాన్ని సమర్థవంతంగా ముందుకుతీసుకెళ్తున్నానని స్పష్టం చేశారు. అనంతరం ట్రైసైకిళ్ళ పోటీలను ఆయన దగ్గరుండి ప్రారంభించి, విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి రామ్‌కుమార్, డిఎస్‌డివో అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



## జగ్గయ్యపేట రహదారులు-వంతెనల అభివృద్ధికి రూ.170.51 కోట్లు మంజూరు చేయాలని ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి సెక్రటేరియట్ నందు ప్రతిపాదనలు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా** :జగ్గయ్యపేట నియోజకవర్గంలో గత ఏడాది సెప్టెంబర్ 2024 మరియు ఆగస్టు 2025లో కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులు, వంతెనల పునర్నిర్మాణం–అభివృద్ధి కోసం మొత్తం రూ.170.51 కోట్ల విలువైన ప్రతిపాదనలను రాష్ట్ర ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి సెక్రటేరియట్‌లో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలిసి అందజేశానని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు.ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రం నుండి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం (పెనుగంచిప్రోలు), ముక్త్యాల శ్రీ భవాని ముక్తేశ్వరస్వామి దేవాలయం వంటి ప్రముఖ దేవాలయాలకు వేలాదిగా భక్తులు వచ్చే మార్గాలు కావడంతో, ఈ రహదారులపై ట్రాఫిక్ ఎప్పుడూ అధికంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరదల కారణంగా రోడ్డు దెబ్బతిని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వెల్లడించారు.ఎండీఆర్ (మేజర్ డిస్ట్రిక్ రోడ్స్) రోడ్ల అభివృద్ధికి రూ.12.01 కోట్లు మొత్తం 8 ప్రధాన ఎం.డీ.ఆర్. రహదారుల మరమ్మత్తులు, బీటీ పనుల కోసం రూ.1201 లక్షలు (రూ.12.01 కోట్లు) అంచనా వ్యయం ప్రతిపాదించారు. ఇందులో ప్రధాన రహదారులు:జొన్నలగడ్డ రోడ్ – అనిగండ్లపాడు అనిగండ్లపాడు – కాకరవాయి వత్సవాయి – వేమవరం శివపురం – అనిగండ్లపాడు జొన్నలగడ్డ రోడ్ – దాములూరు అనసాగరం – పెనుగంచిప్రోలు ఎస్ హెచ్ (రాష్ట్ర రహదారు) రోడ్లు %డ% వంతెనలకు రూ.158.50 కోట్లు రాష్ట్ర ప్రధాన రహదారులు మరియు కీలక వంతెనల పునర్నిర్మాణానికి మొత్తం రూ.15850 లక్షలు (రూ.158.50 కోట్లు) ప్రతిపాదించారు.ఎన్ హెచ్–9 నుండి మక్కపేట – పెనుగంచిప్రోలు మార్గం అభివృద్ధికి: రూ.3.50 కోట్లు జగ్గయ్యపేట వైరా రహదారి కిమీ 14/8 వద్ద హై లెవల్ వంతెన పునర్నిర్మాణం: రూ.125 కోట్లు జగ్గయ్యపేట – ముక్త్యాల రహదారి కిమీ 2/8 వద్ద వంతెన పునర్నిర్మాణం: రూ.30 కోట్లు ఈ రహదారులు భక్తులు, రోజువారీ ప్రయాణికులు, వ్యవసాయ–వాణిజ్య రవాణాకు ఎంతో కీలకం కావడంతో, పనులు అత్యవసరమని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ని అభ్యర్థించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు పంపిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# మెరుగైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**రామసముద్రం,నవంబర్ 25,** :రామసముద్రం మండలం కెసిపల్లి పంచాయతీలో నూతనంగా నిర్మించిన విద్యుత్ పవర్‌స్టేషన్‌ను మంగళవారం ఎమ్మెల్యే షాజహాన్ బాష ప్రారంభించారు.కెసిపల్లె పర్యటన విచ్చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు మండల టిడిపి నాయకులు శాలువలు, పూలహారాలతో ఘనంగా స్వాగతం పలికారు. కేసీపల్లె కెవిఏ విద్యుత్ సబ్ స్టేషన్లో రెండు ఎంవిఏ అదనపు ట్రాన్సుఫర్మర్స్ ఎల్. వి బ్రేకర్స్ కు పూజలు చేసి మండల టిడిపి నాయకులు తో కలిసి లాంఛనంగా ప్రారం భించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం లోని రైతులు,వినియోగ దారులకు నిరంతర మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యం అన్నారు. పల్లెల్లో ఎదురయ్యే లో–వోల్టేజ్ సమస్యలు, ఫీడర్ లోడ్లు, ట్రాన్స్‌ఫార్మర్ ఒత్తిడి వంటి సమస్యలను తగ్గించేందుకు ఈ పవర్‌స్టేషన్ ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. విద్యుత్ సిబ్బంది విద్యుత్ సేవలాం దించడంలో ముందుండాలన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. నేను 99 నుండి 2004వరకు ఎమ్మెల్యే గా ఉన్నానని అప్పుడు నేను ప్రారంభించిన సబ్ స్టేషన్ లు ఉన్నాయని నాతరువాత మదనపల్లి నియోజకవర్గానికి ఇద్దరు ఎమ్మెల్యే లు వచ్చారని వారు ఏమి అభివృద్ధి చేశారన్నారు. నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు వేసిన రోడ్లు కనపడుతున్నాయి.వారువేసిన రోడ్లు కనపడటలేదన్నారు.వైసీపీ ప్రభుత్వం లో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. నేను ఎమ్మెల్యే గా అవ్వగానే కేసీ పల్లె ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలకు అధిక క్లాస్ రూంలు కావాలని అడగగా వెంటనే ఆరు గదులు మంజూరు చేశానని,వైసీపీ ఎంపి, ఎమ్మెల్యే లు ఏమి అభివృద్ధి చేశారన్నారు.మండలానికి ఈరోజే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1కోటి 42లక్షలు మంజూరు అయ్యాయని త్వరలో మీ ఇంటికి వచ్చి పంపిణీ చేస్తానన్నారు.చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అవ్వగానే అక్క, చెల్లెమ్మలకు సంవత్సరానికి మూడు సిలిండర్ లు అందజేస్తున్నారని, మహిళలకు ఫ్రీ బస్, బ్యాంకు లో డ్వాక్రా రుణాలు మంజూరు చేస్తున్నారని మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించండన్నారు. మండలంలోని ఇల్లు లేనివారు సచివాలయంకు వెళ్లి అప్లై చేసుకోవాలన్నారు .తాహసీల్దార్ మహ్మద్ అజారుదీన్ తో మాట్లాడుతూ ఇంటి స్థలాలు లేని వారికి ప్రభుత్వ స్థలం ఎక్కడైతే ఉన్నదో అక్కడ స్థలం చూపించాలన్నారు. నూతనంగా కాలనీ కట్టి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహిసీల్దార్ మహ్మద్ అజారుదీన్,ఈ ఈ గంగాధరం, డిఈఈ హరికుమార్,ఎంపిడిఓ లతీఫ్ ఖాన్,ఏఈ మస్తాన్ వల్లి,రాజగోపాల్ రెడ్డి,ఏపీఎం సాంబశివ,విద్యుత్ సిబ్బంది, మండల టిడిపి నాయకులు పెద్దిరెడ్డి, గుండ్లపల్లె శివారెడ్డి,కృష్ణంరాజు, రూపేష్ రెడ్డి,లోకరాజు,సుధాకర్ రెడ్డి,డాక్టర్ శివకుమార్ రెడ్డి, లోకేష్ రెడ్డి,అనిల్ కుమార్,మహేష్ రెడ్డి, ఒంటెల అల్తాఫ్ బాషా, మంత్రి శంకర, శంకర్ రెడ్డి మాలమహానాడు అధ్యక్షులు కృష్ణప్ప,శ్రీనివాసులు,వెంకటరమణ, పెద్ద కృష్ణప్ప సంఘమిత్రాలు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నారా లోకేష్ ని మంగళగిరి లో మర్యాదపూర్వకంగా కలిసి, అభివృద్ధి అంశాలపై సవివరంగా చర్చించారు.

**ఏలూరు, నవంబర్ 25.**ఈ సందర్భంగా ముఖ్యంగా క్రింది అంశాలు ప్రస్తావించారు:1) స్థానిక సంస్థల బలోపేతం – ఫండ్ల సిబ్బంది చైర్‌పర్సన్ జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలకు మరింత ఆర్థిక మరియు పరిపాలనా బలం కల్పించాల్సిన అవసరాన్ని వివరిం చారు. ప్రత్యేక ఫండ్ల కేటాయింపు, సామర్థ్యవృద్ధి కార్యక్రమాలు, ఖాళీల భర్తీ వంటి అంశాలను లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లారు.

2) మొంథా తుఫాను ప్రభావం –రహదారి పునరుద్ధరణ అవసరం మొంథా తుఫాను కారణంగా ఏలూరు జిల్లాలోని అనేక మండలాల్లో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. రైతులు, విద్యార్థులు, గ్రామీణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జడ్పీ రోడ్లు మరియు గ్రామీణ లింక్ రోడ్ల మరమ్మత్తులకు అత్యవసరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయాల్సిన అవసరాన్ని వివరించారు.



3) జిల్లా పరిషత్ ఆస్తుల ద్వారా ఆదాయం పెంపు
జిల్లా పరిషత్ ఆస్తులను సమర్థవంతంగా వినియోగించి ఆదాయం పెంచే వ్యూహాలను పరిచయం చేశారు. ఉపయోగంలో లేని భవనాలు, స్థలాలను ఆదాయ ప్రధాన ఆస్తులుగా అభివృద్ధి చేయడం,లీజింగ్ పాలసీల సవరణ,పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం తో వసతుల అభివృద్ధి వంటి అంశాలను చర్చించారు.

4) 2025 విశాఖపట్నం సి ఎల్ ఎల్ పార్టనర్షిప్ సుమ్మిట్ – ఏలూరుకు పరిశ్రమలను రప్పించేలా సహకారం
2025లో విశాఖపట్నంలో జరిగిన సి ఎల్ ఎల్ పార్టనర్షిప్ సుమ్మిట్ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ట తీసుకువచ్చిందని చైర్‌పర్సన్ గారు వివరించారు. ఈ సమావేశం ద్వారా అనేక పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రం వైపు ఆకర్షితమయ్యాయని, ఇలాంటి పరిశ్రమలు ఏలూరు జిల్లాకు కూడా వచ్చేలా నారా లోకేష్ ప్రత్యేకంగా సహకరించాలని కోరారు.ఏలూరు జిల్లాలో ఆహార ప్రాసెసింగ్, MSMEs, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించి, పెట్టుబడులను జిల్లా వైపు మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

## ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీని ప్రారంభించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**కాగజ్ నగర్ 25 నవంబర్.** :కాగజ్ నగర్ : మండలం వంజిరి రైతు వేదికలో ఈ రోజు డీఆర్డీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్డీఓ దత్తారావు, ఏడీఏ మనోహర్, ఎమ్మార్వో మధుకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ స్వయం సహాయక గ్రూపు మహిళలు ఇవ్వాళ దేశానికే కాకుండా ప్రపంచానికి తలమానికంగా తయారయ్యారని అన్నారు. 98 శాతం లోను రికవరీ రేటుతో అప్రతిహతంగా దూసుకుపోతున్నారని తెలిపారు. మహిళలు తమ కాళ్ళ మీద నిలబడి కుటుంబ పోషణతో పాటు వ్యాపారాలు చేసుకుని స్వయం సమృద్ధి దిశగా ప్రయాణించాలని ఆకాంక్షించారు.

## విటమిన్ డి ట్యాబ్లెట్లను వాడుతున్నారా..? అయితే ఈ విషయాలను తప్పనిసరిగా తెలుసుకోవాల్సిందే..!

విటమిన్ డి మనకు సూర్యరశ్మి ద్వారా లభిస్తుందన్న విషయం తెలిసిందే. రోజూ కాసేపు ఎండలో నిలుచుంటే ఈ విటమిన్‌ను చాలా సులభంగా పొందవచ్చు. పూర్వం ప్రజలు రోజూ ఎండలో శారీరక శ్రమ అధికంగా చేసేవారు. కనుకనే వారికి విటమిన్ డి లోపం ఉండేది కాదు. కానీ ఇప్పుడు మనుషుల శరీరానికి అసలు ఎండ తగలడం లేదు. దీంతో విటమిన్ డి లోపం ఏర్పడుతోంది. ప్రస్తుతం మన దేశంలో అధిక శాతం మంది ప్రజలు విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. చిన్నారుల్లో ఈ సమస్య అధికంగా ఉంటోంది. దీని వల్ల చిన్నారులకు విటమిన్ డి డ్రాప్స్‌ను ఇవ్వాల్సి వస్తోంది. అలాగే పెద్దలు కూడా చాలా మంది విటమిన్ డి ట్యాబ్లెట్లను వాడుతున్నారు. అయితే ఇంత వరకు బాగానే ఉన్నా విటమిన్ డి ట్యాబ్లెట్లను వాడుతున్న వారు పలు విషయాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.విటమిన్ డి ఎక్కువైతే..విటమిన్ డి ట్యాబ్లెట్లను సొంతంగా వాడకూడదు. కచ్చితంగా డాక్టర్ సూచన మేరకు ఉపయోగించాలి. విటమిన్ డి లోపం ఉంటే మన శరీరానికి తగిన విధంగా వైద్యులు డోసు నిర్ణయిస్తారు. ఆ ట్యాబ్లెట్లను ఎన్ని రోజులు ఏ సమయంలో వేసుకోవాలో నిర్ధారిస్తారు. ఈ క్రమంలో వైద్యులు సూచించిన మేర మాత్రమే ఈ ట్యాబ్లెట్లను వాడాల్సి ఉంటుంది. కానీ కొందరు మాత్రం నిర్దేశించిన కాల పరిమితి కన్నా ఎక్కువ కాలం పాటు ఈ ట్యాబ్లెట్లను వాడుతారు. అలా ఎన్నడూ చేయకూడదు. అవసరం అయితే మళ్లీ టెస్టులు చేయించుకుని డాక్టర్‌ను కలిసి ఆ తరువాత మాత్రమే ఈ ట్యాబ్లెట్లను వాడాల్సి ఉంటుంది. విటమిన్ డి ట్యాబ్లెట్లను అధికంగా ఉపయోగిస్తే పలు దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. విటమిన్ డి కొవ్వులో కరుగుతుంది. కనుక ఇది శరీరంలో నిల్వ ఉంటుంది. అయితే విటమిన్ డి ట్యాబ్లెట్లను ఎక్కువ కాలం పాటు వాడితే శరీరంలో దీని మోతాదు పెరిగిపోతుంది. దీంతో శరీరం విష తుల్యంగా మారుతుంది. శరీరంలో విటమిన్ డి మరీ అధికంగా ఉంటే ఆ పరిస్థితిని విటమిన్ డి టాక్సిసిటీ అంటారు. ఇది మరింత ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నా రు. దీంతో పలు వ్యాధులు వస్తాయని వారు అంటున్నారు.తీవ్ర ప్రభావం..విటమిన్ డి శరీరంలో అధికంగా పేరుకుపోతే అప్పుడు అలాంటి స్థితిని హైపర్ విటమినోసిస్ డి అంటారు. అంటే మోతాదుకు మించిన విటమిన్ డి శరీరంలో ఉండడం అన్నమాట. ఈ స్థితిలో శరీరం తీవ్ర దుష్పరిణామాల ను ఎదుర్కొంటుంది. శరీరంలో విటమిన్ డి మోతాదు మించితే, అది దీర్ఘకాలంగా అలాగే ఉంటే అప్పుడు వికారం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే శరీరంలో క్యాల్షియం స్థాయిలు విపరీతంగా పెరిగిపోతాయి. దీంతో కిడ్నీ స్టోన్లు ఏర్పడుతాయి. కొందరిలో కిడ్నీలు దెబ్బ తినే ప్రమాదం ఉంటుంది. విటమిన్ డి స్థాయిలు అధికంగా ఉంటే కొందరికి బీపీ పెరుగుతుంది, అలాగే ఎముకలపై ప్రభావం పడుతుంది. ఎముకలు బలహీనంగా మారుతాయి. అలసట, నీరసం ఉంటాయి. కిడ్నీలపై ఒత్తిడి పెరిగి మూత్రం సాఫీగా జారీ అయ్యేందుకు కష్టమవుతుంది. దీంతో కిడ్నీలపై అధికంగా భారం పడుతుంది. ఇలా విటమిన్ డి మోతాదు మించితే అనేక తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.ఎంత మోతాదులో అవసరం..విటమిన్ డి మనకు సాధారణంగా రోజుకు 600 ఐయూ మోతాదులో అవసరం అవుతుంది. విటమిన్ డి మనకు విటమిన్ డి2, డి3 అనే ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది. ఇది మన శరీరంలో విటమిన్ డి గా మారుతుంది. విటమిన్ డి2 మనకు వృక్ష సంబంధ పదార్థాల ద్వారా లభిస్తే, డి3 జంతు సంబంధ పదార్థాల ద్వారా లభిస్తుంది. ఇవి రెండూ మన శరీరంలో విటమిన్ డిగా మారుతాయి. కనుక విటమిన్ డి పొందాలంటే వృక్ష లేదా జంతు సంబంధ పదార్థాలు వేటినైనా తీసుకోవచ్చు. నారింజ పండ్లు, అవకాడో, పుట్టగొడుగులు, చీజ్, పాలు, పెరుగు, చికెన్, మటన్, మటన్ లివర్, చేపలు, గుడ్లు వంటి ఆహారాలను తీసుకోవడం ద్వారా కూడా విటమిన్ డి లభించేలా చూసుకోవచ్చు. విటమిన్ డి లోపం ఉన్నవారికి రోజుకు 6000 ఐయూ లేదా వారానికి 50,000 ఐయూ మోతాదులో విటమిన్ డి లభించేలా ట్యాబ్లెట్లను ఇస్తారు. ఈ క్రమంలోనే ట్యాబ్లెట్లను ఎంత కాలం పాటు వాడాలో అంతే కాలం పాటు వాడాల్సి ఉంటుంది. ఎక్కువ కాలం పాటు వాడితే తీవ్ర దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

## మార్నింగ్ వాకింగ్ వర్సెస్ ఈవెనింగ్ వాకింగ్.. బరువు తగ్గాలంటే ఏది బెస్ట్?

వాకింగ్ చేయడం ఒక మంచి అలవాటు. వాకింగ్ చేస్తే మన ఆరోగ్యం మెరుగు పడుతుందని చాలామంది చెబుతారు. వాకింగ్ చేసేవాళ్ళు మార్నింగ్ వాకింగ్ చేస్తే మంచిదా? లేదా ఈవినింగ్ వాకింగ్ చేస్తే మంచిదా? అనేది తెలుసుకోవాలని కోరుకుంటారు. ఏ సమయంలో వాకింగ్ చేస్తే బరువు తగ్గడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని ఆలోచిస్తారు. ఇక అటువంటి వారికోసమే మార్నింగ్ మరియు ఈవినింగ్ వాకింగ్ ల ప్రయోజనాలను తెలిపే ఈ ఈ కథనం. ఉదయం పూట వాకింగ్ చేయడం లేదా సాయంత్రం వాకింగ్ చేయడం రెండిటికీ చాలా ప్రత్యేక మైన ప్రయోజనాలు ఉన్నాయి. మన శారీరక బరువు తగ్గాలంటే ఏ సమయంలో వాకింగ్ చేయాలో తెలుసుకోవాలి. అయితే వాకింగ్ చేస్తే బరువు తగ్గడం అనేది వ్యక్తిగత లక్ష్యాలు మరియు వారు వాకింగ్ చేయడానికి పెట్టుకున్న షెడ్యూల్స్ మీద ఆధారపడి ఉంటుంది. ఉదయం వాకింగ్ చేసినా, సాయంత్రం వాకింగ్ చేసినా మంచి ప్రయోజనాలు ఉంటాయి.ఉదయం వాకింగ్ చేస్తే కలిగే ప్రయోజనాలు ఇవే ఈ రెండు సమయాల్లో వాకింగ్ చేస్తే కలిగే ప్రయోజనాలను గురించి తెలుసుకుంటే ఏ సమయంలో వాకింగ్ మీకు మేలు చేకూరుస్తుంది అనేది మీకే అర్థమవుతుంది. ఉదయం వాకింగ్ మన శరీర మెటబాలిజంను పెంచుతుంది.ఉదయం నడిస్తే రోజంతా క్యాలరీలను బర్న్ చేయడానికి ఇది సహాయపడుతుంది. బరువు తగ్గించుకోవాలని భావించే వారికి మార్నింగ్ వాకింగ్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.సాయంత్రం వాకింగ్ చేస్తే ఈ ఫలితాలు అదనంగా ఉదయం నడక మనకు మంచి ఆహ్లాదకరమైన మనసును ఇస్తుంది. ఉదయం సూర్య కాంతిలో నడవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్ డి లభించడంతోపాటు, మనం యాక్టివ్‌గా ఉండడానికి దోహదం చేస్తుంది. ఇక సాయంత్రం వేళ వాకింగ్ మనం విశ్రాంతి తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. రోజంతా పనిచేసిన తర్వాత చేసే వాకింగ్ ఒత్తిడి స్థాయిలను తగ్గించడానికి దోహదం చేస్తుంది. ఉదయం, సాయంత్రం వాకింగ్ వ్యక్తిగతం సాయంత్రం చేసే వాకింగ్ తో తక్షణ బరువు తగ్గుదల నేరుగా లేకపోయినా, సాయంత్రం నడక మన నిద్ర నాణ్యతను పెంచుతుంది. మెరుగైన నిద్ర ఆకలి హార్మోన్లను నియంత్రించే బరువు నిర్వహణకు పరోక్షంగా దోహదం చేస్తుంది. ఉదయం మరియు సాయంత్రం వాకింగ్ చేయడం ఎవరికి వారికి వ్యక్తిగత వెసులుబాటును బట్టి ఉంటుంది.ఇలా చేస్తే వాకింగ్ తో బరువుకు చెక్ మీకు ఉదయాన్నే ఎక్కువ శక్తి ఉంటే ఉదయం నడక మీకు అనుకూలంగా ఉంటుంది. వీలుకాకుంటే సాయంత్రం నడక కూడా అంతే ప్రయోజనకరంగా ఉంటుంది.

# మావోయిస్ట్ లా ఎన్కౌంటర్ ల పై న్యాయవిచారణ జరుపాలి

**- అరెస్ట్ చేసిన మావోయిస్టులను కోర్టులో హాజరు పరుచాలి..**

**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య**



**పరిగి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడిపల్లి ఏజెన్సీ గత వారం రోజుల కింద మావోయిస్టు అగ్రనాయకులు హిడ్మా, అతని భార్య రాజే తో పాటు ఆరుగురు ఎన్కౌంటర్లో చనిపోయినట్లు పోలీసులు ప్రకటించారు. దాంతోపాటు అదే రోజు మరో ఎన్కౌంటర్లో ఏడు మంది మావోయిస్టు నాయకులు చనిపోయారని అందులో అగ్రనాయకులు దేవుజీ, ఆజాద్ ఉన్నార నేటటువంటి వార్తలు వచ్చాయి. ఈ ఎన్కౌంటర్లన్నీ మావోయిస్టుల ను అరెస్టు చేసి నిర్బంధించి బూటకపు ఎన్కౌంటర్లు పాల్పడుతు న్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ బూటకపు ఎన్కౌంటర్ లను సిపిఎం పరిగి ఏరియా కమిటీ తీవ్రంగా ఖండిస్తూ,ఈ ఎన్కౌంటర్లపై న్యాయవి చాలా జరిపించాలని డిమాండ్ చేస్తున్నది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వెంకటయ్య మాట్లాడుతూ.. ఆదివాసి,గిరిజనులు నివాస అటవీ ప్రాంతాలలో ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తుల కు కట్టబెట్టడానికి మావోయిస్టులు అడ్డుగా ఉన్నారని వారిని మట్టు బేడితే తప్ప ఆ ఖనిజా సంపద దోచుకోవడానికి అవకాశం లేదు అని మావోయిస్టులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఈ రకమైన దుశ్చర్యకు పాల్పడుతుందని అన్నారు.అందులో భాగంగానే హిడ్మా లాంటి మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులను మట్టు బేడుతున్నారు.మావోయిస్టులు కాల్పులు విరమించి చర్చలు జరుపడానికి సిద్ధంగా ఉన్నమనే విషయాన్ని పలుమార్లు ప్రకటించినప్పటికీ వాళ్లతో చర్చలు జరపకుండా మావోయిస్టులను ఏరివేసే కార్యక్రమాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూనుకుంది అమాయకపు. సానుభూతిపరులను,అమాయకపు గిరిజనులను కూడా అరెస్టు చేసి వేధింపులకు చిత్రహింసలకు గురి చేస్తున్న ఘటనలు కూడా జరుగుతున్నాయి.మవోయిస్టులపై కేంద్ర బీజేపీ అనుసరిస్తున్న తీరు యావత్ భరత్ చూస్తుందన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారం చేత కాకా ఇలాంటి చర్యలకు పునుకుంటుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి ఈ సమస్య పరిష్కరించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు ఎండి. హబీబ్, ఎహ్. సత్యయ్య, రఘురామ్, మహబూబ్, రాంచెంద్రయ్య, బాలరాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మొదలైన స్థానిక సందడి

**- సంక్రాంతి లోపు గ్రామాల్లో కొత్త పాలకులు**

**- ప్రజల్లోకి ఆశావహులు - రిజర్వేషన్లపై ఉత్కంఠ**

**- బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీల వ్యూహాలు**




**పరిగి :** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ మంగళవారం విడుదల చేసిన అధికార యంత్రాంగంమూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు, డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు,ఎల్లుండి నుంచి మొదటి విడత నామినేషన్ల స్వీకరణ

12,760 పంచాయతీలు, లక్షా 13 వేల 534 వార్డులకు ఎన్నికలు.నిర్వహిస్తున్నట్టు తెలిపారు.గతంలో ఎన్నోసార్లు వాయిదా పడిన ఈ ఎన్నికలు ఇప్పుడు నిజంగానే జరగబోతున్నాయన్న నమ్మకం గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తోంది. రిజర్వేషన్ల జాబితా కోసం ఎదురుచూసిన రాజకీయ పార్టీలు ఇప్పుడు తమ అభ్యర్థులను ఖరారు చేసుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాయి. గ్రామాల్లో ఇప్పటి నుంచే ఎన్నికల జోష్ మొదలైంది. మరో రెండు మూడు రోజుల్లోనే గ్రామ పంచాయతీ ఎన్నికల బిగులు అధికారికంగా మోగిపోనున్నాయి. దాదాపు రెండేళ్లుగా ప్రత్యక్ష ఎన్నికలు లేకుండా ప్రత్యేక అధికారులతో నడిచిన గ్రామ పంచాయతీలు మళ్లీ ప్రజల చేతుల్లోకి వచ్చే రోజు దగ్గరపడింది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది గ్రామాల్లో ఒకేసారి ఎన్నికల సందడి మొదలుకానుంది. దీంతో గ్రామాలలో స్థానికసంస్థల ఎన్నికల సందడి మొదలైంది. పోటీలో ఉండేలా ఆశావాహులు సన్నద్ధమవుతున్నారు. వార్డులనుంచి అభ్యర్థులను బరిలో దింపేందుకు ప్రధానరాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి.

**- మొదలవనున్న ఎన్నికల సందడి..**

డిసెంబరులో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తం కావడంతో పల్లెల్లో ఎన్నికల సందడి మొదలు కానుంది. ఇద్దరు పిల్లల నిబంధనలు కూడా ఎత్తివేయడంతో ఎక్కువ మంది పోటీకి సిద్ధపడి ఈ దఫా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అవుతున్నారు. అధికార యంత్రాంగం సైతం ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైంది. పోలింగ్ బూత్ ల వారీగా బీఎల్‌వోలను నియమించి వారికి శిక్షణ సైతం ఇచ్చారు. దింతో పల్లెల్లో ఎన్నికల కోలాహలం మొదలవనున్నది.


**- ప్రజల్లోకి ఆశావాహులు..**

15 రోజుల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నాచితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు.

**- ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు**

కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజామాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేనని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు.ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో అదే పార్టీకి చెందిన సర్పంచ్‌లే 90శాతం నెగ్గారు.ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ అధి కారంలో ఉండడంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస్‌శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.

# బాడీలో రక్తం తక్కువగా ఉందా, ట్యాబ్లెట్స్ వాడకుండానే కొన్ని ఫుడ్స్ తింటే నేచురల్‌గానే రక్తం పెరుగుతుంది




ఐరన్ లోపాన్ని అనీమియా అంటారు. రక్తంలో తగినంత హెల్దీ రెడ్ బ్లడ్ సెల్స్ లేకపోవడాన్నే అనీమియా అంటే రక్తహీనత అంటారు. ఎర్ర రక్తకణాలు శరీర కణజాలాలకి ఆక్సీజన్‌ని తీసుకెళ్తాయి. సరిపడా ఐరన్ లేకపోవడం వల్ల ఐరన్ లోపం ఏర్పడుతుంది. ఐరన్ లోపం ఉండడం ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. దీనివల్ల ఫ్యూచర్‌లో ఎన్నో ప్రాబ్లమ్స్ వస్తాయి. అలాంటప్పుడు ఏ ఫుడ్స్ తీసుకుంటే మంచిదో తెలుసుకోండి. ?ఐరన్ లోపం అనేది ఎర్ర రక్తకణాలను ఎఫెక్ట్ చేసే కామన్ ప్రాబ్లమ్. ఈ సమస్య ఉంటే కొన్ని లక్షణాలు ఉంటాయి. ఊరికే అలసిపోవడం, శ్వాస ఆడకపోవడం, గుండెకొట్టుకోవడం స్పీడ్‌గా ఉండడం వంటివి ఉంటాయి. సమస్యని తగ్గించుకునేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా మెడిసిన్‌తో ఏ ప్రాబ్లమ్‌ని అయినా తగ్గించుకోవచ్చు. కానీ, నేచురల్‌గానే సమస్యని దూరం చేసుకోవాలంటే కొన్ని ఫుడ్స్ హెల్ప్ చేస్తాయి. అలాంటి ఫుడ్స్ గురించి వివరంగా చెబుతున్నారు డాక్టర్ గౌతమ్. వీటిని డెయిలీ మీ డైట్‌లో యాడ్ చేస్తే ఆటోమేటిగ్గా ఐరన్ లోపం తగ్గుతుంది. మరి అలాంటి ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి. మునగాకుల్లో కూడా పుష్కలంగా ఐరన్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల బాడీలో ఆటోమేటిగ్గా ఐరన్ పెరుగుతుంది. మునగలో ఐరన్, విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీంతో మన బాడీకి ఐరన్ చక్కగా అందుతుంది. కాబట్టి, పుష్కలంగా మునగాకుని పొడిలా వంటల్లో యాడ్ చేసుకుని తినండి.ఎండు ద్రాక్షలో కూడా ఐరన్, ఫోలేట్, కాపర్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి నేచురల్‌గానే రక్తాన్ని పెంచుతాయి. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఐరన్ అబ్జార్బ్ పెరుగుతుంది. వీటిని రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే అందులో కొద్దిగా నిమ్మరసం కలిపి తీసుకుంటే చాలా వరకూ ఐరన్ డెఫీషియెన్సీ వచ్చింది. ఖర్జూరంలో ఐరన్, ఫొలేట్, బి6లు ఉంటాయి. వీటిని మనం తీసుకోవడం వల్ల ఐరన్ లోపం తగ్గుతుంది. ఖర్జూరంలో విటమిన్ సితో పాటు, విటమిన్స్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. రోజుకి కనీసం 3 నుంచి 5 తీసుకోవడం మంచిది.నువ్వుల్లో కూడా ఎక్కువగా ఐరన్, కాపర్, ఫోలేట్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా రక్తం తయారీకి చాలా అవసరం. నువ్వుల్లో ఐరన్, ఇతర పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల నువ్వుల్లో 14.6 మిల్లీ గ్రాముల ఐరన్‌తో పాటు కాపర్, జింక్, విటమిన్ బి6లు ఉంటాయి. ఇవన్నీ కూడా ఐరన్ పెరగడానికి హెల్ప్ చేస్తాయి. వీటితో పాటు గుమ్మడిగింజల్లో ఐరన్ ఉంటుంది. దీంతో పాటు జింక్ ఉంటుంది. గుమ్మడి గింజల్ని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం సమస్య తగ్గుతుంది. దీంతో పాటు విటమిన్ సి, మినరల్స్ కూడా ఉంటాయి. కాబట్టి, వీటిని మీ డైట్‌లో యాడ్ చేసుకోండి.ఎక్కువగా ఐరన్ ఉండే ధాన్యం రాగులు. గోధుమల కన్నా 4 రెట్లు ఎక్కువగా ఉంటుంది. రాగులు తీసుకుంటే ఐరన్ డెఫిషియెన్సీ ఉన్నవారు తీసుకుంటే హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. వీటిని కూడా విటమిన్ సితో పాటు తీసుకుంటే చక్కగా ఐరన్ అందుతుంది. రాజ్మాలో కూడా ఐరన్ కూడా ఉంటుంది. రాజ్మాని విటమిన్ సితో కలిపి తీసుకోవడం వల్ల మనకి మన బాడీలో ఐరన్ లెవల్స్ పెరగడానికి హెల్ప్ అవుతుంది.?పాలకూరలో ఐరన్, ఫోలేట్‌లు పుష్కలంగా ఉంటాయి. దీని వల్ల రక్తం తయారవుతుంది. పాలకూర తీసుకుంటే ఐరన్ డెఫిషియెన్సీ తగ్గుతుంది. ఐరన్ పుష్కలంగా ఉండే పాలకూరలోని ఐరన్ అందేందుకు మనం నిమ్మరసం, టమాటలు, నారింజ వంటి విటమిన్ సి ఎక్కువగా ఉండే ఫుడ్స్‌తో తీసుకోవడం మంచిది. పాలకూరని పచ్చిగా తినడం కంటే ఉడికించడం వల్ల శోషణని పెంచి ఐరన్ లభిస్తుంది.

# భారత ఓపెనర్లు మళ్లీ విఫలం ఆఖరి రోజు అద్భుతం జరిగేనా





గువాహటి టెస్టులో సమిష్టి వైఫల్యంతో భారత జట్టు భారీ మూల్యం చెల్లించుకునేలా ఉంది. విజయంపై ఆశలు ఆవిరైన వేళ.. కనీసం డ్రా కూడా అసాధ్యం అనిపిస్తోంది. మన బ్యాటర్లు కుప్పకూలిన చోట.. దక్షిణాఫ్రికా భారీ స్కోర్ చేసి మ్యాచ్‌పై పట్టుబిగించింది. రెండో ఇన్నింగ్స్‌లోనైనా బాధ్యతగా ఆడాల్సిన ఓపెనర్లు 21 పరుగులకే పెవిలియన్ చేరారు. దాంతో.. నాలుగో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా27 పరుగులు చేసింది. ఇంకా విజయానికి 522 పరుగులు కావాలి. ఎనిమిది వికెట్లు ఉన్నా.. సిరీస్ సమం చేయాలంటే సఫారీ బౌలర్లను కాచుకొని రోజంతా నిలబడడం గగనమే.సిరీస్‌లో వెనకబడిన భారత జట్టు గువాహటిలోనూ అదే తడబాటు కొనసాగిస్తోంది. మ్యాచ్‌పై పట్టు సాధించే అవకాశాల్ని సృష్టించుకోలేకపోయింది. నాలుగో రోజు దక్షిణాఫ్రికా బ్యాటర్లకు కళ్లెం వేయలేక భారీ స్కోర్ సమర్పించుకుంది. సఫారీ టీమ్ రెండో ఇన్నింగ్స్‌ను 260/5 వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం 549 లక్ష్యంతో ఇన్నింగ్స్ ఆరంభించిన టీమిండియాకు మార్కో జాన్సెన్ షాకిస్తూ.. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(13)ను పెవిలియన్ పంపాడు.కాసేపటికే నాలుగు పరుగుల తేడాతో కేఎల్ రాహుల్(6)ను హార్మర్‌ను బౌల్డ్ చేశాడు. అనంతరం.. నైట్‌వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్(4 నాటౌట్).. సాయి సుదర్శన్ (2 నాటౌట్) వికెట్ కాచుకున్నారు. దాంతో, నాలుగో రోజు ఆట ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. సిరీస్ సమం చేయాలంటే ఐదో రోజు మిడిలార్డర్ బ్యాటర్లు గొప్పగా పోరాడాల్సి ఉంది. అలా కాదని మళ్లీ చేతులెత్తేశారంటే సఫారీ జట్టు క్లీన్‌స్వీప్ చేయడం పక్కా.స్టబ్స్, జోర్జి దూకడుతొలి రెండు రోజు నుంచి ఆధిపత్యం చెలాయించిన దక్షిణాఫ్రికా గువాహటి టెస్టులో డ్రైవింగ్ సీట్లో ఉంది. రోడ్డులాంటి ట్రాక్ మీద భారత బౌలర్లు ప్రభావం చూపలేకపోవడంతో ట్రిస్టన్ స్టబ్స్(94), టోనీ డీజోర్జి(49)లు సఫారీలకు భారీ ఆధిక్యం అందించారు. మార్కో జాన్సెన్(6-48) చెలరేగడంతో టీమిండియాను 201కే ఆలౌట్ చేసిన.. పర్యాటక జట్టు నాలుగో రోజూ అదరగొట్టింది. ఓవర్ నైట్ స్కోర్‌తో ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా ఓపెనర్లను తొలి సెషన్లోనే రవీంద్ర జడేజా ఔట్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ తెంబా బవుమా(3)ను సుందర్ వెనక్కి పంపాడు. దాంతో.. ప్రత్యర్థిని రెండో సెషన్‌లోపే చుట్టేస్తారనిపించింది.కానీ.. ట్రిస్టన్ స్టబ్స్(94), డిజోర్జి(49)లు క్రీజులో పతనాన్ని అడ్డుకొని స్కోర్‌బోర్డును ఉరికించారు. నాలుగో వికెట్‌కు వీరిద్దరూ సెంచరీ భాగస్వామ్యంతో సఫారీల ఆధిక్యాన్ని 450 దాటించారు. రెండో సెషన్ తర్వాత దూకుడు పెంచిన స్టబ్స్ సెంచరీ కోసం యత్నించి జడ్డూ ఓవర్లో బౌల్డయ్యాడు. 260 వద్ద అతడి వికెట్ పడిన వెంటనే బవుమా ఇన్నింగ్స్ డిక్లేర్ చేశాడు.

# దుబాయ్ ఎయిర్ షోలో తేజస్ ఫైటర్ జెట్ ప్రమాదం



శుక్రవారం దుబాయ్ ఎయిర్ షోలో భారత జెట్ తేజస్ కూలిపోవడంతో ప్రభుత్వ యాజమాన్యంలోని రక్షణ సంస్థ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ షేర్లు కూడా పడిపోయాయి. స్టాక్ మార్కెట్ ప్రారంభమైనప్పుడు కంపెనీకి రూ. 26,000 కోట్లకు పైగా వాల్యుయేషన్ నష్టం వాటిల్లింది. బిఎస్ఇ డేటా ప్రకారం.. కంపెనీ షేర్లు దాదాపు 8.50 శాతం క్షీణతతో ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా గత 6 నెలల్లో కంపెనీ షేర్లు 11 శాతానికి పైగా పడిపోయాయి. తేజస్ క్రాష్ తర్వాత భారతదేశ రక్షణ ఎగుమతులు కూడా దెబ్బతినే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఈ సెంటిమెంట్ కారణంగా హెచ్ఎఎల్ షేర్లు క్షీణతను చూపిస్తున్నాయి. కంపెనీ షేర్లలో భారీ పతనంముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో సోమవారం హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ షేర్లు భారీ క్షీణతను చవిచూశాయి. డేటా ప్రకారం.. కంపెనీ స్టాక్ 8.50 శాతం తగ్గి రూ. 4,205.25 వద్ద ప్రారంభమైంది, ఇది రోజులో అత్యల్ప స్థాయి. శుక్రవారం కంపెనీ స్టాక్ రూ. 4,595 వద్ద ముగిసింది. మార్గం ద్వారా గత 6 నెలల్లో కంపెనీ షేర్లు 11 శాతానికి పైగా పడిపోయాయి. గత వారంలో కంపెనీ షేర్లు 8.35 శాతానికి పైగా పడిపోయాయి. అయితే మధ్యాహ్నం 12 గంటలకు కంపెనీ స్టాక్ దాదాపు 3.50 శాతం తగ్గి రూ. 4,436.10 వద్ద ట్రేడవుతోంది. 26,000 కోట్ల నష్ఆసక్తికరంగా ఈ క్షీణత కంపెనీ విలువను రూ. 26,000 కోట్లకు పైగా తగ్గించింది. డేటా ప్రకారం.. శుక్రవారం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 3,07,302.10 కోట్లుగా ఉంది. స్టాక్ మార్కెట్ ప్రారంభమైన వెంటనే అది రూ. 2,81,236.60 కోట్లకు తగ్గింది. అంటే కంపెనీ మార్కెట్ క్యాప్ నుండి రూ. 26,065.5 కోట్లు క్లియర్ అయ్యాయి. దీనిని పెద్ద తగ్గుదలుగా పరిగణించవచ్చు.

# త్వరలో రూ.5 వేల నోటు రానుందా కేంద్రం క్లారిటీ






2016లో పెద్దనోట్లను రద్దు చేసి కేంద్రం ప్రజలకు బిగ్ షాక్ ఇచ్చింది. ఆ తర్వాత 2వేల నోట్లను కొత్తగా తీసుకొచ్చింది. అయితే కొన్నాళ్లకు ఆ నోటును కూడా రద్దు చేసింది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఇటీవల ఒక వార్త వైరల్‌గా మారింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో కొత్తగా రూ. 5 వేల కరెన్సీ నోట్లను విడుదల చేయబోతోందనేది నెట్టింట్ హల్‌చల్ చేస్తుంది. ఈ ప్రచారం విస్తృతంగా వ్యాప్తి చెందడంతో చాలా మంది ప్రజలు దీనిని నిజమే అని నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారంపై కేంద్రం స్పందించింది. భారత ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఎక్స్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది.”కొత్త రూ. 5 వేల నోట్లను తీసుకురావాలన్న నిర్ణయమేదీ ఆర్బీఐ తీసుకోలేదు. ఆ ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. ఈ సమాచారం పూర్తిగా అవాస్తవం” అని పీఐబీ స్పష్టం చేసింది.అప్రమత్తత అవసరం.ఇటీవలి కాలంలో ఫేక్ న్యూస్ వ్యాప్తి, ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్న దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వం ప్రజలను తరచుగా అప్రమత్తం చేస్తోంది. ఆర్థిక అంశాలకు సంబంధించిన ఎలాంటి అధికారిక సమాచారం కోసమైనా ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే సంప్రదించాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది. ఎలాంటి అనుమానాస్పదమంది ప్రజలు దీనిని నిజమే అని నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఈ , అలాగే బ్యాంక్ అకౌంట్ నంబర్లు, ఐఎఫ్ఎస్‌సీ కోడ్, ఏటీఎం పిన్, ఆధార్ వివరాలు, ఓటీపీ వంటి సున్నితమైన సమాచారాన్ని ఎవరితోనూ ఆన్‌లైన్‌లో పంచు కోవద్దని ప్రభుత్వం సూచించింది. 2023 మే నెలలో ఆర్బీఐ రూ. 2 వేల నోటును చలామణి నుంచి ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, రూ. 5 వేల కొత్త నోటు వస్తుందనే పుకారు వేగంగా వ్యాపించింది. మీకు ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా వైరల్ అవుతున్న ఫొటో కనిపిస్తే, పీఐబీ ఫ్యాక్ట్ చెక్ వాట్సాప్ నంబర్ 918799711259 కు లేదా ఏఎక్స్ ఖాతాకు పంపించి కన్ఫార్మ్ చేసుకోవచ్చు.

# ఐపీఎల్ 2026 విజేతగా పంజాబ్ తొలి ట్రోఫీకి అదిరిపోయే స్కెచ్



ఐపీఎల్ 2026 వేలంలోకి ప్రవేశించే ముందు, పంజాబ్ కింగ్స్ తమ చిరకాల ఆటగాళ్లపై ఎక్కువ నమ్మకం ఉంచింది. పంజాబ్ అత్యధిక ఆటగాళ్లను నిలుపుకుంది. 21 మందిలో ఆరుగురు విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. పంజాబ్ కింగ్స్ జట్టు నాలుగు ఖాళీ స్లాట్‌లతో వేలంలోకి ప్రవేశించనుంది. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ జట్టు ప్రాబబుల్ ప్లేయింగ్ ఎలా ఉంటుందో ఓసారి చూద్దాం..ంజాబ్ కింగ్స్ ప్లేయింగ్%ఖూా% 2026 కంటే ముందు పంజాబ్ కింగ్స్ అత్యధిక ఆటగాళ్లను, 21 మందిని నిలుపుకుంది. అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ జట్టు గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచింది. అందువల్ల, ఈ సీజన్‌లో కూడా జట్టులో పెద్దగా మార్పులు చేయకూడదనుకుంటున్నారు. అయ్యర్ ఆధ్వర్యంలో బెస్ట్ సీజన్. 2025 కి ముందు శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్ గా నియమితులయ్యాడు. అయ్యర్ నాయకత్వంలో, జట్టు చాలా కాలం తర్వాత ఫైనల్స్ కు చేరుకుంది. పంజాబ్ తరపున అయ్యర్ కెప్టెన్సీలో అరంగేట్రం ఆకట్టుకుంది.శశాంక్ కు కీలక బాధ్యత.%ఖూా% 2026 కి ముందే శ్రేయాస్ అయ్యర్ కు ఒక భాగస్వామి దొరికాడు. శశాంక్ సింగ్ వైస్ కెప్టెన్ గా నియమితులయ్యారు. గత రెండు సీజన్లలో పంజాబ్ తరపున శశాంక్ అద్భుతమైన బ్యాట్స్ మాన్ గా ఉన్నాడు.మొదటి టైటిల్ గెలవడానికి రంగం సిద్ధం.పంజాబ్ కింగ్స్‌ను తొలి టైటిల్‌కు తీసుకెళ్లడం శ్రేయాస్ అయ్యర్ ముందున్న అతిపెద్ద సవాలు. తొలి సీజన్‌లో జట్టును ఫైనల్స్‌కు తీసుకెళ్లిన అయ్యర్‌పై జట్టు యాజమాన్యం భారీ ఆశలు పెట్టుకుంది.విడుదల చేసిన ఆటగాళ్లు.పంజాబ్ కింగ్స్ ఆరోన్ హార్డీ, కుల్దీప్ సేన్, ప్రవీణ్ దూబేలతో పాటు గ్లెన్ మాక్స్వెల్, జోష్ ఇంగ్లిస్ వంటి ఆటగాళ్లను విడుదల చేసింది.బౌలింగ్‌లో అర్ష్‌దీప్ దూకుడు.పంజాబ్ కింగ్స్ జట్టు మరోసారి అర్ష్‌దీప్ సింగ్‌పై నమ్మకం ఉంచింది. అర్ష్‌దీప్‌తో పాటు బౌలింగ్ బాధ్యతను యుజ్వేంద్ర చాహల్ నిర్వర్తించనున్నాడు.

జాబ్ కింగ్స్ ప్లేయింగ్ పంజాబ్ కింగ్స్ ప్లేయింగ్ ఎలెవన్: శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), నేహాల్ వధేరా, ప్రియాంష్ ఆర్య, శశాంక్ సింగ్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, మార్కస్ స్టోయినిస్, మార్కో జాన్సెన్, మిచెల్ ఓవెన్, అర్ష్‌దీప్ సింగ్, లాకీ ఫెర్గూసన్, యుజ్వేంద్ర చాహల్.

# ఇన్వెస్టర్లకు అలర్ట్ ఒక్క ఏడాదిలో 1600 శాతం రాబడి ఇచ్చిన సిగరెట్ల కంపెనీల




సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులను తయారు చేసే స్మాల్ క్యాప్ కంపెనీ అయిన ఎలైట్‌కాన్ ఇంటర్నేషనల్ షేర్లు సోమవారం స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ ఇచ్చాయి. ఇటీవలి క్షీణతను తగ్గించి 5 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. దాని షేర్లు రూ. 109.75కి చేరుకున్నాయి. గతంలో ఈ స్టాక్ వరుసగా 11 సెషన్‌లుగా క్షీణిస్తూ వచ్చింది. చాలా రోజులుగా లోయర్ సర్క్యూట్‌లో నిలిచిపోయింది. అయితే స్టాక్ రోజు చివరిలో రూ. 105.10 వద్ద ముగిసింది. సోమవారం ర్యాలీకి భారీ కొనుగోళ్లు కారణమని చెబుతున్నారు. గత వారం సగటు వాల్యూమ్ 100,000 షేర్లు, నెలవారీ సగటు వాల్యూమ్ 400,000 షేర్లతో పోలిస్తే, ఈ కాలంలో దాదాపు 1.6 మిలియన్ షేర్లు ట్రేడ్ అయ్యాయి. మొత్తం మీద బలహీనమైన ఆర్థిక ఫలితాలు ఉన్నప్పటికీ, భారీ వాల్యూమ్, పెట్టుబడిదారుల ఆసక్తిలో ఆకస్మిక పెరుగుదల స్టాక్‌ను పునరుద్ధరించాయి.ఒక్క ఏడాదిలో 1600 శాతం రాబడిఇటీవలి నెలల్లో ఎలైట్కాన్ ఇంటర్నేషనల్ స్టాక్ చాలా అస్థిరంగా ఉంది. ఈ స్టాక్ ఒక నెలలో 28.5 శాతం పడిపోయింది. 3 నెలల్లో 74.5 శాతం తగ్గుదల కనిపించింది. ఆరు నెలల్లో ఇది 198 శాతం పెరిగింది. %ుణ% ప్రాతిపదికన 960 శాతం పెరుగుదల ఉంది. ఇది ఒక సంవత్సరంలో 1,584 శాతం గొప్ప రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ఈ స్టాక్ మూడు సంవత్సరాలలో 9723 శాతం, ఐదు సంవత్సరాలలో 9852 శాతం మల్టీబ్యాగర్ రాబడిని ఇచ్చింది.బలహీనమైన ఫలితాలుకంపెనీ ఇటీవల తన రెండవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది, ఇది క్షీణతను చూపించింది. కన్సాలిడేటెడ్ నికర లాభం రూ. 183.61 కోట్ల నుండి రూ. 101.87 కోట్లకు పడిపోయింది. ఆదాయం రూ. 3,739.87 కోట్ల నుండి రూ. 2,195.86 కోట్లకు పడిపోయింది. బలహీనమైన ఫలితాలు ఉన్నప్పటికీ, సోమవారం బలమైన కొనుగోళ్లు మార్కెట్‌ను ఆశ్చర్యపరిచాయి. కంపెనీ 50 కంటే ఎక్కువ దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. డివిడెండ్ ప్రకటన2025-26 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఒక్కో షేరుకు రూ. 0.05 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీనికి రికార్డ్ తేదీ నవంబర్ 12. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయి రూ. 422.65 కాగా ప్రస్తుతం రూ. 105.10 వద్ద ట్రేడవుతోంది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 16,800 కోట్లు.

# స్మృతి మంధాన రికార్డు బ్రేక్




మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన మెగా వేలం ఈ నెల నవంబర్ 27న ఢిల్లీలో జరగనుంది. ఈ వేలంలో పలువురు దేశీయ, అంతర్జాతీయ స్టార్ ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఫ్రాంచైజీలు తమ జట్లను పటిష్టం చేసుకోవడానికి ఈ స్టార్ ప్లేయర్లపై భారీగా డబ్బు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ మెగా ఆక్షన్ కోసం మొత్తం 277 మంది క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో 194 మంది భారతీయులు కాగా, 83 మంది విదేశీ ఆటగాళు ఉన్నారు.డబ్ల్యూపీఎల్ చరిత్రలో ప్రస్తుతం అత్యధిక ధర పలికిన క్రీడాకారిణిగా భారత స్టార్ బ్యాట్స్‌మెన్ స్మృతి మంధాన (రూ. 3.40 కోట్లు) రికార్డు సృష్టించింది. అయితే ఈసారి జరగబోయే వేలంలో ఆమె రికార్డు బద్దలయ్యే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వరల్డ్ కప్ లాంటి పెద్ద టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన చేసిన కొందరు ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు లెక్కకు మించిన డబ్బు ఖర్చు చేసే అవకాశం ఉంది.దీప్తి శర్మ (భారత్): మహిళల వరల్డ్ కప్ 2025లో టీమిండియాను ఛాంపియన్‌గా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించి, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచింది. ఆమె ఆల్-రౌండర్ సామర్థ్యం కారణంగా దీప్తిపై భారీగా డబ్బు ఖర్చు చేసే అవకాశం ఉంది.రేణుకా సింగ్ (భారత్): తన స్వింగ్‌తో పవర్‌ప్లేలోనే వికెట్లు తీయగలిగే సామర్థ్యం ఉన్న ఫాస్ట్ బౌలర్ రేణుకా సింగ్‌కు కూడా ఫ్రాంచైజీల నుంచి మంచి డిమాండ్ ఉంటుంది.సోఫీ ఎక్లెస్టన్ (ఇంగ్లాండ్): ఇంగ్లాండ్‌కు చెందిన ఈ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ తన కచ్చితమైన బౌలింగ్‌తో బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెడుతుంది. అందుకే ఆమెపై ఫ్రాంచైజీలు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేయాలని భావిస్తున్నాయి.ఎలిస్సా హీలీ (ఆస్ట్రేలియా): ఆస్ట్రేలియా కెప్టెన్, వికెట్ కీపర్ అయిన ఈ స్టార్ ప్లేయర్‌కు వేలంలో మంచి ధర దక్కడం ఖాయం.అమేలియా కెర్ (న్యూజిలాండ్), లారా వోల్వార్ట్ (దక్షిణాఫ్రికా): ఈ ఐదుగురితో పాటు న్యూజిలాండ్‌కు చెందిన ఆల్-రౌండర్ అమేలియా కెర్, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్‌లపై కూడా ఫ్రాంచైజీలు భారీ పందెం వేయడానికి సిద్ధంగా ఉన్నాయి.డబ్ల్యూపీఎల్ మెగా ఆక్షన్ ముఖ్యాంశాలుడబ్ల్యూపీఎల్ 2026 అనేది రెండో మెగా ఆక్షన్. గతంలో 2023లో మొదటి వేలం జరిగింది. ఈ వేలంలో ఆటగాళ్లకు వారి కెపాసిటీ ఆధారంగా బేస్ ధరలను నిర్ణయించారు. అత్యధికంగా 50 లక్షల రూపాయల బేస్ ధర విభాగంలో 19 మంది, 40 లక్షల విభాగంలో 11 మంది, 30 లక్షల విభాగంలో 88 మంది ఆటగాళ్లు ఉన్నారు. మిగిలిన వారు 20 లక్షలు, 10 లక్షల బ్రాకెట్‌లో ఉన్నారు.మొదటిసారి కార్డ్ వాడకంఈ మెగా వేలంలో మొదటిసారిగా రైట్ టు మ్యాచ్ (కార్డ్‌లను ఉపయోగించనున్నారు. దీని ద్వారా ఒక జట్టు తమ పాత ఆటగాడిని, వేలంలో వేరే ఫ్రాంచైజీ ఎంత ధర పెట్టినా, అదే ధరకు తిరిగి జట్టులోకి తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది ఫ్రాంచైజీలకు తమ కోర్ టీమ్‌ను కాపాడుకోవడానికి చాలా ఉపయోగపడుతుంది.

## ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్



హీరోయిన్ కీర్తి సురేష్ ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. మలయాళీ సినిమాతో తెరంగేట్రం చేసినప్పటికీ.. తెలుగులోనే అత్యధిక చిత్రాల్లో నటించింది. తెలుగులో నేను శైలజ సినిమాతో అడుగుపెట్టిన ఆమె.. మహానటి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాకు ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. కానీ ఈ సినిమా తర్వాత తనకు ఆరు నెలలు ఏ అవకాశం రాలేదని తెలిపింది కీర్తి. మహానటి సినిమాలో సావిత్రి పాత్రలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. ఆమె యాక్టింగ్, లుక్స్ చూసి అడియన్స్ ఫిదా అయ్యారు. ఈ మూవీ హిట్ తర్వాత కీర్తి పేరు ఇండస్ట్రీలో మారుమోగింది. దీంతో ఆమెకు వరుస అవకాశాలు వస్తాయని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. ఆమె అవకాశాల కోసం ఎదురుచూసిందట.కలెక్షన్స్.. ఆరేళ్లుగా సంచలనం.. ఓటీటీలో దుమ్మురేపుతున్న క్రైమ్ థ్రిల్లర్..ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కీర్తి మాట్లాడుతూ.. 'మహానటి' సినిమాలో సావిత్రి పాత్ర చాలా పవర్ ఫుల్. ఈ సినిమా తర్వాత మరో సినిమాలో తనను అడియన్స్ అంగీకరిస్తారో లేదో అని దర్శకులు భయపడ్డారని.. దీంతో తనకు ఆఫర్స్ రాలేదని తెలిపింది. కొంతమంది మాత్రం తనను సీరియస్ పాత్రలకు మాత్రమే ఎంపిక చేశారని తెలిపింది. దీంతో కమర్షియల్ సినిమాలు తీసేవారు తన దగ్గరకు రాలేదని తెలిపింది. ఈ సినిమాతో స్టార్ డమ్ వచ్చినప్పటికీ ఆఫర్స్ కోసం ఆరు నెలలు ఎదురుచూసినట్లు తెలిపింది. ఆ సమయంలో తాను చాలా మానసిక ఒత్తిడికి గురైనట్లు తెలిపింది.ఇటీవలే తన స్నేహితుడు ఆంటోనిని పెళ్లి చేసుకుని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. పెళ్లి తర్వాత కూడా ఇండస్ట్రీలో బిజీగా ఉంటుంది. ప్రస్తుతం ఆమె నటించిన 'రివాల్వర్ రీటా' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం ఆమె మరో రెండు చిత్రాల్లో నటిస్తోంది.

## మొత్తం ప్రేమకు నీవే అర్హుడివి రామ్‌ను పొగడ్తలతో ముంచేసిన బ్యూటిఫుల్ హీరోయిన్





తెలుగు సినిమా ప్రపంచంలో రొమాన్స్, రూమర్స్ కొత్తేం కాదు. ఒక హీరోయిన్ తన కో-స్టార్‌ను అమితంగా ప్రశంసిస్తూ మాట్లాడినప్పుడు అది వైరల్ అవ్వడం సహజమే. ఇటీవల 'ఆంధ్రా కింగ్ తాలూ క' సినిమా ప్రమోషన్స్ సందర్భంగా జరిగిన ఈవెంట్‌లో ఒక యంగ్ హీరోయిన్ స్టేజ్ మీదకు వచ్చి, రామ్ పోతినేని గురించి మాట్లాడుతూ అందరినీ ఆకట్టుకుంది. ఆమె పొగడ్తలతో రామ్ ముఖం తడుముకుంటూ, నవ్వుతూ కనిపించాడు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్? అయింది. ఫ్యాన్స్ 'లవ్ ఈజ్ ఇన్ ది ఎయిర్' అంటూ కామెంట్స్ పెట్టుతున్నారు. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరు? ఆమె రామ్? గురించి ఏం మాట్లాడింది?ఇటీవల విశాఖపట్నం %=ఖ% బీచ్‌లో 'ఆంధ్రా కింగ్ తాలూక' మ్యూజికల్ కాన్సర్ట్‌లో జరిగింది. డైరెక్టర్ మహేష్ బాబు పచిగొళ్ళా డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో రామ్ పోతినేని సాగర్ పాత్రలో నటిస్తున్నాడు. సాగర్ అనేది సూపర్‌స్టార్ 'ఆంధ్రా కింగ్' సూర్య (ఉపేంద్ర) డై-హార్డ్ ఫ్యాన్. సినిమాలే అతని ప్రపంచం. షోలు ఆలస్యమైతే చాలు థియేటర్ అద్దాలు పగలగొడతాడు, హీరోను డిఫెండ్ చేయడానికి గొడవలు చేస్తాడు.ఫస్ట్ డే టికెట్ల కోసం పోరాడతాడు. ఈ సినిమా నవంబర్ 27న విడుదలకానుంది. అయితే తాజాగా జరిగిన ఈవెంట్?లో హీరోయిన్? భాగ్యశ్రీ భోర్సే హీరో రామ్? గురించి మాట్లాడిన మాటలు రూమర్స్?కి దారితీశాయి. వీరిద్దరూ ఇంతకుముందు ఎంగేజ్‌మెంట్ రూమర్స్‌తో కూడా ట్రెండ్ అయ్యారు, కానీ ఎవరూ అధికారికంగా ధృవీకరించలేదు.ఈవెంట్‌లో హీరోయిన్ భాగ్యశ్రీ భోర్సే స్టేజ్ మీదకు వచ్చి, రామ్ పోతినేని గురించి మాట్లాడుతూ 'ఫ్యాన్స్‌ను ఎంతో ప్రేమిస్తూ వారి కోసం సినిమా తీసే ఒక్క మనిషి ఎవరు? ఫ్యాన్స్ కోసం అన్నీ చేయడానికి సిద్ధంగా ఉండే ఒక్కరు ఎవరు? అది ఒక్కరే.. ఏమంటారు? కింగ్ ఆఫ్ హార్ట్స్ అంటారు. మీరు రామ్ అని పిలుస్తారు' అంటూ మొదలుపెట్టింది. రామ్ ఆమె మాటలు వింటూ సర్ప్రైజ్ అయ్యి, ముఖం తడుముకున్నాడు.'ఈరోజు అన్నీ అతని గురించే. మనం లేదా ఇతరుల గురించి కాదు. రామ్ పోతినేని గురించి మాత్రమే. ఇక్కడ ఉన్న మొత్తం ప్రేమకు నీవే అర్హుడివి. థ్యాంక్ యూ రామ్, నువ్వు బెస్ట్. సక్సెస్ లేదా ఫెయిల్యూర్ అని లెక్కలేకుండా, టాప్ పొజిషన్‌లో ఉన్నా లేదా మనతో ఉన్నా, నువ్వు మాకు ఎప్పటికీ టాప్. వీ లవ్ యూ' అంటూ చెప్పుకొచ్చిందిఈ వీడియో వచ్చిన వెంటనే ఫ్యాన్స్ రియాక్షన్ రకరకాలుగా ఉంది. 'రీల్ లైఫ్‌లో మంచి పెయిర్, రియల్ లైఫ్‌లో కూడా!' అంటూ ఒకరు కామెంట్ చేస్తే, మరొకరు 'ఆమె అతని పేరు అన్ని సార్లు చెప్పింది చూస్తే లవ్ ఈజ్ ఇన్ ది ఎయిర్ అనిపిస్తుంది. రూమర్స్ ట్రూ!' అంటూ మరొకరు కామెంట్ చేశారు. 'వైఫ్ హస్బెండ్‌ను డిఫెండ్ చేస్తోంది' అంటూ జోక్స్ కూడా వేస్తున్నారు. కొందరైతే 'భాగి పోతినేని' అంటూ షిప్పింగ్ ట్రెండ్ కూడా స్టార్ట్ చేశారు. ఈ రూమర్స్? ఎంతవరకు నిజమో తెలియాలంటే ఎవరో ఒకరు అధికారికంగా ప్రకటించేవరకు వేచిచూడాల్సిందే!

## చీరలో నవ్వులతో మాయ ఎంత అందమో



అందాల చిన్నది హన్సిక గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఎప్పుడూ తన క్యూట్ నెస్‌తో నెట్టింట సందడి చేసే ఈ ముద్దుగుమ్మ తాజాగా చీరలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. మరి మీరు కూడా ఆఫొటోస్ ఒకసారి చూసెయ్యండి.టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ హన్సిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు ఈ మధ్య సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ అభిమానుల మనసు దోచుకుంటుంది. బాలీవుడ్ వెండితెరపైకి చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా బాలీవుడ్‌లో పలు సినిమాలు చేసి, తన నటనతో అందరినీ ఆకట్టుకుంది.టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ హన్సిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు ఈ మధ్య సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ అభిమానుల మనసు దోచుకుంటుంది. బాలీవుడ్ వెండితెరపైకి చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా బాలీవుడ్‌లో పలు సినిమాలు చేసి, తన నటనతో అందరినీ ఆకట్టుకుంది.తర్వాత దేశ ముదురు మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి మూవీతోనే తన క్యూట్‌నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో ఈ అమ్మడుకు చాలా అవకాశాలు వచ్చాయి. స్టార్ హీరోల సరసన ఛాన్స్‌లు కొట్టేసి, అందరినీ ఆకట్టుకుంది.తర్వాత దేశ ముదురు మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి మూవీతోనే తన క్యూట్‌నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీంతో ఈ అమ్మడుకు చాలా అవకాశాలు వచ్చాయి. స్టార్ హీరోల సరసన ఛాన్స్‌లు కొట్టేసి, అందరినీ ఆకట్టుకుంది. తర్వాత కోలీవుడ్, బాలీవుడ్ చెక్కేసి, అక్కడ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడిపేస్తుంది.ఇక ఈ మధ్య ఈ అమ్మడు గురించి నెట్టింట ఎక్కువగా వినిపిస్తుంది. ఈ బ్యూటీ కెరీర్ పీక్స్ స్టేజ్‌లో ఉండగానే తన చిరకాల స్నేహితుడు సోహైల్‌ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.తర్వాత కోలీవుడ్, బాలీవుడ్ చెక్కేసి, అక్కడ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడిపేస్తుంది.ఇక ఈ మధ్య ఈ అమ్మడు గురించి నెట్టింట ఎక్కువగా వినిపిస్తుంది. ఈ బ్యూటీ కెరీర్ పీక్స్ స్టేజ్‌లో ఉండగానే తన చిరకాల స్నేహితుడు సోహైల్‌ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.అయితే ఈ మధ్య ఈ అమ్మడు తన భర్త నుంచి విడాకులు తీసుకోబోతున్నట్లు అనేక వార్తలు వస్తున్నాయి. దానికి తగ్గట్టు ఈ బ్యూటీ కూడా తన ఇన్ స్టా నుంచి వివాహ ఫొటోలు డిలీట్ చేయడం, ఈ వార్తలకు ఆజ్యం పోసినట్లు అయ్యింది. అలాగే, ఈ మధ్య ఎక్కువగా సింగిల్‌గా కనిపిస్తుంది.అయితే ఈ మధ్య ఈ అమ్మడు తన భర్త నుంచి విడాకులు తీసుకోబోతున్నట్లు అనేక వార్తలు వస్తున్నాయి. దానికి తగ్గట్టు ఈ బ్యూటీ కూడా తన ఇన్ స్టా నుంచి వివాహ ఫొటోలు డిలీట్ చేయడం, ఈ వార్తలకు ఆజ్యం పోసినట్లు అయ్యింది. అలాగే, ఈ మధ్య ఎక్కువగా సింగిల్‌గా కనిపిస్తుంది.క ఈ వార్తల క్రమంలో ఈ బ్యూటీ నెట్టింట తెగ సందడి చేస్తుంది. తన క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది. తాజాగా చీరలో తన అందంతో అందరినీ మాయచేస్తుంది.ఇక ఈ వార్తల క్రమంలో ఈ బ్యూటీ నెట్టింట తెగ సందడి చేస్తుంది. తన క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది. తాజాగా చీరలో తన అందంతో అందరినీ మాయచేస్తుంది.

## ఐదు నెలల్లోనే 'పూరి సేతుపతి' సినిమా కంప్లీట్



దర్శకుడు పూరి జగన్నాథ్- విజయ్ సేతుపతి కాంబోలో రానున్న సినిమాపై అప్‌డేట్స్ మొదలయ్యాయి. దీని వర్కింగ్ టైటిల్‌గా 'పూరి సేతుపతి'గా ప్రచారంలో ఉంది. తాజాగా ఈ సినిమా షూటింగ్‌పూర్తైనట్లు మేకర్స్ ఓ పోస్ట్ రిలీజ్ చేశారు. దీంతో పూరి, సేతుపతి ఫ్యాన్స్‌లో కొత్త ఆసక్తి మొదలైంది. ప్రస్తుతం దానికి సంబంధించిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.'పూరి- సేతుపతి' (వర్కింగ్ టైటిల్) సినిమాకు సంబంధించిన షూటింగ్ పనులు పూర్తైనట్లు ఒక పోస్ట్ విడుదల చేశారు. దాని కింద చిన్న క్యాప్షన్‌ను జత చేశారు. ఈ సినిమా కోసం ఎన్నో నెలలు కలిసి ప్రయాణించాం. ఎన్నో ఎమోషనల్? క్షణాలు, ఇంకెన్నో సంతోషకరమైన అనుభావలతో ఈ సినిమా షూటింగ్ పూర్తైంది. ఈ చిత్రం నుంచి త్వరలోనే మరెన్నో వరుస అప్?డేట్లు రానున్నాయి. దీని కోసం అందరూ వేయిట్ చేయాలంటూ రాసుకొచ్చారు.ఒక ఫన్నీ వీడియోను చిత్ర బృందం రిలీజ్ చేసింది. అందులో చార్మి, పూరి,సేతుపతి వీడియో కాల్?లో మాట్లాడుతూ సినిమాపై తమకున్న అనుబంధాన్ని షేర్ చేసుకున్నారు. 'సేతు సార్ ఈరోజు ఈ సినిమా షూటింగ్ ఆఖరి రోజు మీరు ఎలా ఫీల్?అవుతున్నారు' అంటూ చార్మి అడిగారు. ఆ ప్రశ్నకు సమాధానంగా 'నేను చాలా బాధగా ఫీల్‌అవుతున్నాను, దానికి తోడు పూరి సార్‌ను కూడా బాగా మిస్ అవుతాను. డైరెక్టర్‌తో పని చేయడం చాలా సంతోషంగా అనిపించింది. అలానే పూరి వేసుకున్న జాకెట్‌నాకు ఎంతో నచ్చింది' అంటూ ఫన్నీగా ముగించారు.పూరి ఈసారైనా! కొంతకాలంగా పూరి తెరకెక్కించిన సినిమాలు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్‌ను అందుకోలేక పోతున్నారు. లైగర్, డబుల్ ఇస్మార్ట్? శంకర్ సినిమాలు ఆశించినంత స్థాయిలో కలెక్షన్స్ సంపాదించలేక పోయాయి. దీంతో కొంత గ్యాప్ తీసుకున్న పూరి, విజయ్ సేతుపతితో టైఅప్ అయ్యారు. ప్రస్తుతం ఈ సినిమాతోనే గట్టి కమ్‌బ్యాక్ ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మూవీ టైటిల్‌నే ఇంకా ఖరారు చేయలేదు. బెగ్గర్ అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.ఐదు నెలల్లో పూర్తిఈ సినిమాను కేవలం ఐదు నెలల్లో పూర్తి చేశారు. దీనిని పాన్‌ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇందులో హీరోయిన్‌గా సంయుక్త నటిస్తున్నారు. టబు, విజయ్ కుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. డిఫరెంట్ స్టోరీతో ఈసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో విజయ్? సేతుపతి కొత్త క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమా నుంచి ఎలాంటి రెస్పాన్స్?ను అందుకుంటుందో చూడాల్సి ఉంది.

## ఆ ఒక్కరు తప్ప అందరూ డేంజర్ జోన్‌లోనే



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 దాదాపు తుది దశకు వచ్చేసింది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే 12వ వారంలోకి అడుగు పెట్టింది. అంటే ఇక మూడు వారాల్లో ఈ షోకు ఎండ్ కార్డ్ పడనుందన్న మాట. కాగా గత వారం బిగ్ బాస్ హౌస్ లో అంతా ఫ్యామిలీ వీక్ సాగింది. వీకెండ్స్‌లో కంటెస్టెంట్స్‌కు రిలేటివ్స్, సెలబ్రిటీలు వచ్చి సందడి చేశారు. ఇక ట్విస్ట్ ఏంటంటే..గత వారం ఎలిమినేషన్ జరగలేదు. సంజన, దివ్య డేంజర్ జోన్ లో ఉన్నప్పటికీ సేవ్ అయ్యారు. ఇక పన్నెండో వారం ఎలిమినేషన్స్ కు సంబంధించి సోమవారం నామినేషన్స్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. అయితే ఈసారి చాలా డిఫరెంట్ గా నామినేషన్స్ ప్రక్రియను ప్లాన్ చేశారు. ఒకటి బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో ప్రైవేట్‌గా, మరొకటి అందరి ముందు ఓపెన్‌గా కారణాలు చెప్పి నామినేట్ చేయడం. అయితే రెండు పద్ధతుల్లో నామినేషన్స్ జరిగినా ఈ ప్రక్రియ ఎప్పటిలాగే ఒక మినీ యుద్ధాన్ని తలపించింది. కంటెస్టెంట్స్ ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చారు. ప్రస్తుతం బిగ్ బాస్ హౌజ్‌లో 9 మంది కంటెస్టెంట్స్ ఉన్నారు. వీరిలో ఏకంగా 8 మంది నామినేషన్స్ లో నిలవడం గమనార్హం.తనూజ, కల్యాణ్ పడాల, సుమన్ శెట్టి, ఇమ్మాన్యుయేల్, డిమాన్ పవన్, సంజన, దివ్య నికితా, భరణి 12 వారం నామినేషన్స్ లో నిలిచారు. జబర్దస్త్ బ్యూటీ రీతూ చౌదరి కెప్టెన్ అయిన కారణంగా బిగ్ బాస్ తెలుగు 9 పన్నెండో వారం నామినేషన్స్ నుంచి సేఫ్ అయింది. కాగా ప్రస్తుతం ఈ ఎనిమిది మందిలో సంజన, దివ్యలే డేంజర్ జోన్ లో ఉన్నారని సమాచారం. ఎందుకంటే గత వారం వీరిద్దరికే తక్కువ ఓట్లు పడ్డాయి. దాదాపు ఎలిమినేట్ అవ్వాల్సిన పరిస్థితి. అయితే అదృష్టం కొద్దీ ఇద్దరూ సేవ్ అయ్యారు. అయితే ఈ వారం మాత్రం అలాంటి పరిస్థితి ఉండబోదని తెలుస్తోంది. దివ్య నికితా హౌస్ లో ఫైర్ బ్రాండ్ గా మారిపోయంది కాబట్టి ఆమె సేవ్ అయ్యే ఛాన్సుంది కానీ.. సంజన మాత్రం బ్యాగ్ సర్దుకోవాల్సిన పరిస్థితి ఉంది. డబుల్ ఎలిమినేషన్ ఉంటుంది కాబట్టి ఇద్దరూ ఎలిమినేట్ అయిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## చిన్న సినిమాకు ఊహించని కలెక్షన్లు



హీరోలు, హీరోయిన్లు కొత్తవాళ్లే.. డైరెక్టర్ కూడా కొత్తవాడే.. అయితేనేం స్టార్ హీరోల సినిమాలకు మించి కలెక్షన్లు సాధిస్తోంది రాజు వెడ్స్ రాంబాయి సినిమా. తద్వారా మరోసారి కంటెంటే కింగ్ అని నిరూపిస్తోంది. నవంబర్ 21న థియేటర్లలో విడుదలైన ఈ రూరల్ బ్యాక్‌డ్రాప్ లవ్ స్టోరీకి ఊహించని రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా యువత ఈ సినిమాను చూసేందుకు ఎగబడుతున్నారు. అందుకు తగ్గట్టుగానే ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబడుతోంది. మొదటి రోజే ఈ సినిమాకు దాదాపు కోటిన్నర కలెక్షన్స్ వచ్చాయి. ఆ తర్వాత వీకెండ్ కలిసి రావడంతో ఇప్పటివరకు అంటే మూడు రోజుల్లో ఈ మూవీకి సుమారు రూ. 7.28 కోట్ల వసూళ్లు సాధించిందని ట్రేడ్ నిపుణలు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా నైజాంలో ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారు. రూ.5 కోట్లకు పైగా కలెక్షన్స్ అక్కడి నుంచే రాబట్టినట్లు తెలుస్తోంది. ఓవర్సీస్ లోనూ ఈ సినిమాకు మంచి కలెక్షన్లు వస్తుండడం విశేషం. మౌత్ టాక్ బలంగా ఉండడం, సోషల్ మీడియాలోనూ ఈ సినిమాపై చర్చ జరుగుతుండడం రాజు వెడ్స్ రాంబాయి సినిమాకు అనుకూలంగా మారింది. అందుకే చాలా చోట్ల ఈ సినిమాకు థియేటర్లను పెంచుతున్నారు. కాబట్టి రాబోయే రోజుల్లో ఈ ప్రేమకథా చిత్రం కలెక్షన్లు మరింత పెరిగే అవకాశముంది.ఇక సోమవారం కూడా ఈ సినిమాకు సాలిడ్ బుకింగ్స్ వచ్చినట్లు తెలుస్తోంది. నాలుగో రోజు సాయంత్రం 5 గంటల వరకు రాజు వెడ్స్ రాంబాయి సినిమాకు 24 శాతం థియేట్రికల్ ఆక్యూపెన్సీ నమోదైంది. ఫస్ట్ షో, సెకండ్ షోలకు బుకింగ్స్ మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నాలుగో రోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా 2 కోట్ల రూపాయలు రాబట్టొచ్చని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. అంటే కేవలం నాలుగు రోజుల్లో రాజు వెడ్స్ రాంబాయి చిత్రం 10 కోట్ల మార్క్ అందుకుందన్నమాట.ఆమె శివమాలలో.. అతను అయ్యప్పమాలలో.. లవ్ బర్డ్స్ ఫొటోస్ వైరల్సాయిలు కాంపాటి అనే కొత్త దర్శకుడు తెరకెక్కించిన రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో తేజస్వి రావు, అఖిల్ రాజ్ హీరో హీరోయిన్లుగా నటించారు. అలాగే సిద్ధూ జొన్నలగడ్డ చైతూ జొన్నలగడ్డ విలన్ పాత్రలో అదరగొట్టాడు. వీరితో పాటు శివాజీ రాజా, అనితా చౌదరి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com